TIMES OF VARTHA (29-05-24)_times of varha main (13-2).qxd 5/30/2024 5:58 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలంగాణ | గురువారం, 30 - మే - 2024 | సంపుటి : 16 | సంచిక : 316 | పేజీలు 07 | వెల : 6/-


## లాఠీచార్జి అబద్ధం



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో ఖరీఫ్‌పంటల సాగుకోసం విత్తనాలు రసాయనిక ఎరువులను సమృద్ధిగా రైతులకు అందుబాటులో ఉంచామని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వె ల్లడించారు. రాష్ట్రంలో విత్తనాల కోసం ఎ క్కడా తొక్కిసలాట జరగలేదని, రైతులపై లాఠీ ఝుళించలేదని తెలిపారు. ఈ ఏడాది వానాకాలం సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో విత్తనాలు, రసాయన ఎరువుల కొ రత అంటూ అమెరికా, యూకే, ఆస్ట్రేలి యా నుంచి కొందరు ఎక్స్ వేదికగా సామాజిక మాధ్యమాలకు పంపుతున్నారని తప్పుబట్టారు. హైదరాబాద్‌లోని సచివాలయం లో బుధవారం మంత్రి మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. రాష్ట్రంలో ఎక్కడా విత్తనాలు, రసాయన ఎరువుల కొరత లేదని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. ప్రధాన వాణిజ్య పంట పత్తి, పచ్చిరొట్ట, ఇతర పంటల విత్తనాలు లేవంటూ ఎవరో సృష్టించిన అపోహలకు రైతులు లోనుకావద్దని చెప్పారు. విపక్షాలు రైతులతో చెలగాటం ఆడవద్దని హితవు పలికారు. గత ఐదు మాసాలుగా విద్యుత్, సాగు నీరుపై రాజకీయం చేశారని, ఎలాంటి ఫలితాలు రాలేదని ఆక్షేపించారు. ఇంత రాద్ధాంతం చేసి ఆదుర్దా సృష్టిస్తే విపక్షాలకు ఏమైనా క్షణికానందం కలిగిందేమో? అని విమర్శించారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ఎన్నికల సంఘం నియమావళి అమల్లో ఉన్నప్పటికీ ఎప్పికప్పుడు లేఖలు రాసి అనుమతులు తీసుకుని ఖరీఫ్ సీజన్ కోసం విత్తన నిల్వలు,

మిగతా 7లో..

## జయ జయహే తెలంగాణ రాష్ట్ర గీతం ..

# 2.30 నిమిషాలు




- భావం మారకుండా కీరవాణి స్వరకల్పన
- తెలంగాణ అధికారిక చిహ్నానికి తుదిరూపం
- గీత రచయిత, చిత్రకారులతో సీఎం సమీక్ష
- కాకతీయ తోరణానికి రేవంత్ సూచనలు
- జూన్ 2న ఆవిష్కరణ

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణ రాష్ట్ర గీతం "జయ జయహే తెలంగాణ" గీతాన్ని పలు మార్పులతో ఖరారు చేశారు. తెలంగాణ, అస్థిత్వం, ఆత్మగౌరవం, ప్రతిబింబించేలా 6 నిమిషాల నిడివితో ప్రముఖ గేయ రచయిత అందెశ్రీ రాసిన ఈ గీతాన్ని రెండు నిమిషాల 30 సెకన్లకు కుదించారు. తెలంగాణ ఔన్నత్యం, భావం, భావోద్వేగం దెబ్బతినకుండా ప్రతి ఒక్కరికీ అర్థమయ్యేలా సులువుగా రూపొందించారు. ప్రముఖ సంగీత దర్శకులు కీరవాణి ఈ గీతానికి స్వరకల్పన చేశారు. అలాగే తెలంగాణ అధికారిక చిహ్నం తుది రూపం ఖరారైంది. ప్రముఖ చిత్రకారులు రుద్ర రాజేశం తయారు చేసిన 12 చిహ్నాల్లో ఒక దాన్ని ఎంపిక చేశారు. బుధవారం హైదరాబాద్ లో అధికారిక చిహ్నం, రాష్ట్ర గీతంపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఎంపిక చేసిన చిహ్నంలో కొన్ని మార్పులు చేయాలని వారికి సూచించారు. గత చిహ్నంలో రాజరిక ముద్రలకు ప్రతీకగా ఉన్న, కాకతీయ తోరణాన్ని మార్చి ప్రత్యామ్నాయంగా ప్రజాస్వామ్యం, తెలంగాణ ఉద్యమం, త్యాగధనుల బలిదానాలు ప్రతిబింబించేలా కొత్త రూపాన్ని చేర్చనున్నారు. చార్మినార్, మూడు సింహాలు, జాతీయ జెండాలోని మూడు రంగులు మొదలైనవి యధాతథంగా ఉండనున్నాయి.

మిగతా 7లో..



## కవిత కేసులో ఈడీ సప్లిమెంటరీ చార్జిషీట్

### జూన్ 3కు విచారణ వాయిదా

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఢిల్లీ లిక్కర్ స్కాం మనీలాండరింగ్ కేసులో బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవిత పాత్రపై ఎన్ ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) దాఖలు చేసిన చార్జిషీట్‌ను రౌస్ అవెన్యూ (ట్రయల్)కోర్టు పరిగణనలోకి తీసుకున్నట్లు ప్రకటించింది. అలాగే ఇప్పటికే దర్యాప్తు సంస్థలు అరెస్ట్ చేసి జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న కవిత, చరణ్ ప్రీత్‌సింగ్‌కు రక్షణ వారెంట్, మరో ముగ్గురు నిందితులకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను జూన్ 3కు వాయిదా వేస్తున్నట్లు వెల్లడించింది. ఈ తేదీన కవిత, చరణ్ ప్రీత్‌సింగ్‌లను కోర్టులో హాజరుపరచాలని జైలు అధికారులను ఆదేశించింది. అలాగే దామోదర్ శర్మ, ప్రిన్స్ కుమార్, అరవింద్ సింగ్‌ను అరెస్టు చేయకపోవడంతో 3న వీరు వ్యక్తిగతంగా కోర్టుకు హాజరుకావాలని సమన్లలో స్పష్టం చేసింది. కాగా, ఈనెల 10న కవితతో పాటు మరో నలుగురు నిందితుల పాత్రపై దాదాపు 8 వేల పేజీలతో 6వ సప్లిమెంటరీ ప్రాసిక్యూషన్ ఫిర్యాదు (అనుబంధ చార్జిషీట్)ను ఈడీ దాఖలు చేసిన విషయం తెలిసిందే.

# 3 నుంచి బడిబాట..



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెంచేందుకుగానూ జూన్ 3 నుంచి బడిబాట కార్యక్రమం నిర్వహించనున్నారు. జూన్ 12వ తేదీన పాఠశాలలు పునఃప్రారంభం కానుండగా, బడిబాట కార్యక్రమంలో భాగంగా వచ్చే నెల 19 వరకు రోజుకో కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ షెడ్యూల్ ప్రకటించింది. బడిబాట కార్యక్రమంలో భాగంగా జూన్ 3 నుంచి 11 వరకు ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని అంగన్‌వాడీ కేంద్రాలలో ఐదేళ్లు పైబడిన పిల్లలను గుర్తించి సమీప ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటో తరగతిలో చేర్పించడం, బడి ఈడు పిల్లలు, బాలలు, బాలకార్మికులు, బడి బయటి పిల్లలను గుర్తించి స్కూళ్లలో చేర్పిస్తారు. బడిబాట కార్యక్రమంలో తల్లిదండ్రులు, స్వచ్ఛంద సంస్థలను భాగస్వామ్యం చేసి పిల్లలను పాఠశాలల్లో చేర్పించనున్నారు. ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు అంగన్‌వాడీ టీచర్లతో మాట్లాడి, పిల్లలంతా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు కృషి చేయనున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే అన్ని వసతులు కల్పించడంతో పాటు ఇంగ్లీష్ మీడియం బోధన అందిస్తుండడంతో ప్రవేశాలు పెంచేలా పాఠశాల విద్యాశాఖ కార్యాచరణ రూపొందించింది. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో బోధన, మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాం అందిస్తున్నారు. దాంతో పిల్లల చదువు కోసం తల్లిదండ్రులపై ఎలాంటి ఆర్థిక భారం పడకపోగా, విద్యార్థులకు నాణ్యమైన విద్య లభించనుంది.

### జూన్ 12 నుంచి నిర్వహించే కార్యక్రమాలు

12వ తేదీ : వెల్‌కం డే..పాఠశాలల పునఃప్రారంభం సందర్భంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించాలి. పాఠశాలను సుందరీకరించి, పండుగ వాతావరణంలో పిల్లలకు ఆహ్వానం పలకాలి.

13 : ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యుమరసీ(ఎఫ్ఎల్ఎన్)

14 : సామూహిక అక్షరాభ్యాసం%ô%ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులను ఆహ్వానించి వారి సమక్షంలో అక్షరాభ్యాసం పండుగలా చేయించాలి.

15 : ప్రత్యేక అవసరాల పిల్లలకు ఎన్‌రోల్‌మెంట్ నిర్వహించాలి,బాలికల విద్య, కెరియర్ గైడెన్స్ ఇవ్వాలి.

18 : పాఠశాలల్లో మొక్కలు నాటడం, రెండు భాషల్లో ముద్రిస్తున్న పుస్తకాల గురించి వివరించాలి.

19 : స్పోర్ట్ డే..విద్యార్థులకు కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్, ఫుట్‌బాల్ వంటి ఆటలు ఆడించాలి.

## 1200 మంది ఫోన్లు ట్యాప్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో పెను ప్రకంపనలు సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలన విషయాలు వెలుగు చూశాయి. రాష్ట్రం లో గత ఎన్నికల పోలింగ్ దాకా ఫోన్ ట్యాపింగ్ చేయడం జరిగిందని నిం దితుడిగా ఉన్న ఎస్ఐబి మాజీ డిఎస్‌పి ప్రణీత్ రావు వాంగ్మూలం ఇచ్చా రు. ఫోన్ ట్యాపింగ్ కేసులో 1200 మంది ఫోన్లు టాప్ చేసినట్టు వెల్లడించారు. రాజకీయ పార్టీల నేతలు, ప్రతిపక్ష నేతలు, జడ్జీలు, కుటుంబ స భ్యులు, మీడియా పెద్దలు, జర్నలిస్టులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ప్ర ముఖ పారిశ్రామికవేత్తలు. వ్యాపారస్తులు ఇలా 1200 మంది ఫోన్లు టాప్ చేసినట్టు వెల్లడించారు. ఎస్ఐబి మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు సహాయంతో 17 సిస్టంల ద్వారా, 56 మంది సిబ్బందిని ఏర్పాటు చేసుకొని ట్యాపింగ్ కొనసాగించామన్నారు. ఎప్పటికప్పుడు సిబ్బందితో టచ్‌లో ఉన్నానని, అధికారికంగా మూడు ఫోన్లను ఉపయోగించానని, అనధికారికంగా ఐదు ఫోన్లతో ఎప్పటికప్పుడు ఫోన్ ట్యాపింగ్ ను మానిటర్ చేశానని పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ చేయడం కోసం కన్వర్జెన్సీ ఇన్నోవేషన్ ల్యాబ్ సహాయం తీసుకున్నామని, అనంత్, శ్రీనివాస్ సహాయంతో రాష్ట్రవ్యాప్తంగా ట్యాపింగ్ చేశామన్నారు. ప్రతిపక్షాలకు ఆర్థిక సహాయం చేస్తున్న వాళ్ళ డబ్బులు ఎప్పటికప్పుడు పట్టుకున్నామన్నారు. ఎస్ఐబి మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు ఆదేశాలతో ఫోన్ ట్యాపింగ్ ఆపేశాం, పట్టుకున్న డబ్బు మొత్తాన్ని ఎవరికి అనుమానం రాకుండా హవాలా నగదు అంటూ రికార్డులలో చూపించామన్నారు. ఇక తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన మరుసటిరోజు నుండి ఫోన్ ట్యాపింగ్‌ను ఆఫ్ చేశామని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ట్యాపింగ్ మొత్తాన్ని ఆపివేయాలని ప్రభాకర్‌రావు ఆదేశించారన్నారు. ఆయన ఆదేశాలతో 50కొత్త హార్డ్ డిస్క్ లను తీసుకువచ్చి, పాత వాటి స్థానంలో కొత్త హార్డ్ డిస్క్ లను ఫిక్స్ చేశామని వెల్లడించారు. 17హార్డ్ డిస్క్ లలో అత్యంత కీలకమైన సమాచారం ఉండడంతో వాటిని కట్టర్ల సహాయంతో కట్ చేసి ధ్వంసం చేశామన్నారు. సిడిఆర్ తో ఐడిపిఆర్ డేటా మొత్తాన్ని కూడా కాల్చివేశామన్నారు. ల్యాప్ ట్యాప్ లు, పెన్ డ్రైవ్ లు, హార్ట్ డిస్క్ లలో ఉన్న డేటా

మిగతా 7లో..

# ధూంధాంగా దశాబ్ది వేడుకలు

### ట్యాంక్ బండ్ ఏర్పాట్లను సమీక్షించిన ఉన్నతాధికారులు

### పరేడ్ గ్రౌండ్‌లో ముమ్మరంగా ఏర్పాట్లు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



తెలంగాణ అవతరణ వేడుకలకు ట్యాంక్ బం డ్ ప్రత్యేక ఆకర్షణగా నిలువనుంది. అందుకోసం రాష్ట్ర ప్రభుత్వం ట్యాంక్ బండ్‌ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతోంది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశాలతో వివిధ శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నారు. జూన్ 2వ తేదీన సాయంత్రం ట్యాంక్ బండ్‌పై పండుగ వాతవరణాన్ని తలపించేలా ఏర్పాట్లు జరుగుతు న్నాయి. ట్యాంక్ బండ్ పరిసరాలను రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించనున్నారు. సిఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు, ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సిలు, ప్రజా ప్రతినిధులు, వివిధ రంగాల ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరవుతున్న నేపథ్యంలో ప్ర త్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. అవతరణ వేడుకలలో సామాన్య ప్రజలు కూడా ఉ త్సాహంగా తమ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని ఆనందించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. సందర్శకులను ఆకట్టుకునే ప్రదర్శనలు, ఆట వస్తువులు, ఫుడ్ స్టాల్స్ ఏర్పాటుపై అధికారులు ప్రత్యేక శ్రద్ద వహిస్తున్నా రు.రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన పలు సాంస్కృతిక కళా బృందాలచే కార్నివాల్ ప్రదర్శనలు జరిపేందుకు తగు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రధాన వేదికపై పలు శాస్త్రీయ, జానపద, దక్కనీ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించను న్నారు. తెలంగాణ రాష్ట్ర అధికారిక గీతం 'జయ జయహే తెలంగాణ'పై పోలీసు సిబ్బందితో ప్రదర్శన నిర్వహించను న్నారు. బాణాసంచాలు పేలుస్తూ ఉత్సవ వాతవరణాన్ని అణుభూతి పొందేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ట్యాంక్ బండ్‌పై దాదాపు 80 స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నారు. వీటిలో రాష్ట్రంలోని హస్త కళలలు, స్వయం సహాయక బృందాలు తయారు చేసే వస్తువులు, చేనేత ఉత్పత్తులు, నగరం లోని పలు ప్రముఖ హెూటళ్ళచే ఫుడ్ కోర్టులు ఉండనున్నాయి.

### ట్యాంక్ బండ్ ఏర్పాట్లను సమీక్షించిన ఉన్నతాధికారులు

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల ఏర్పాట్లను బుధవారం సాయంత్రం పలు విభాగాల ఉన్నతాధికారులు ట్యాంక్ బండ్ వేదిక వద్ద పరిశీలించారు. వేదిక అలంకరణ, వేడుకలకు హాజరయ్యే అతిథులకు, పాల్గొనే ప్రజలకు సీటింగ్, బ్యారికేడింగ్, పార్కింగ్, త్రాగు నీటి సరఫరా, విద్యుత్ సరఫరా, పోలీస్ బందోబస్తూ తదితర ఏర్పాట్లపై సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమం లో పాల్గొనే ప్రజాప్రతినిధులకు, ఉన్నతాధికారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని క్షేత్ర స్థాయి అధికారులను ఆదేశించారు.

మిగతా 7లో..

## అమ్మ ఆదర్శ పాఠశాలల పనులలో నాణ్యత ఉండాలి

**ఇచ్చిన గడువులోగా పూర్తి చేయాలి..**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి (బైండ్ల లక్ష్మణ్)

స్థానిక పాపన్నపేట్ మండలం లోని పొడిచినపల్లి, ఎల్లాపూర్ ప్రభుత్వ పాఠశాలలను కలెక్టర్ క్షేత్ర స్థాయిలో ఆకస్మికంగా సందర్శించి అమ్మా ఆదర్శ కమిటీల ద్వారా గుర్తించి జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో పరిశీలించి నాణ్యతతో నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించరు.అమ్మ ఆదర్శ పాఠశాల కింద ఆయా స్కూళ్ళలో మరమ్మతు పనులు పక్కా ప్రణాళికతో పూర్తి చేయాలన్నారు. స్కూళ్ళలో నీటి సరఫరా, విద్యుత్ పరికరాల ఏర్పాటు, మరుగుదోడ్ల మరమ్మతు, నీటి సదుపాయం, పాఠశాలల ఆవరణలో మరమ్మతు తదితర పనులపై ఆయా మండలాలు మున్సిపల్ పరిధిలో ఎన్నిహౌస్కూళ్ళలో పనులు మొదలు పెట్టారు? ఎన్ని పూర్తి అయ్యాయో చర్చించారు. పనులు నాణ్యతతో చేయించాలని, ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనులు గడువులోగా పూర్తి చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. పాపాన్నపేట్ తహసిల్దార్ లక్ష్మణ్ బాబు ,నాగరాజు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళికి లోబడి వేడుక నిర్వహించాలి





**గ్రామం/మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ప్రజాప్రతినిధులందరినీ భాగస్వామ్యం చేయాలి**

**అన్ని శాఖల ప్రభుత్వాధికారులు కార్యాలయ సిబ్బందికి జూన్-02 ఆదివారం ప్రభుత్వ సెలవు రద్దు**

**ప్రభుత్వ కార్యాలయాలు విద్యుత్ కాంతులతో వెదజిల్లాలి, లైటింగ్ ఏర్పాటు చేయాలి.**

**ఎన్నికల కోడ్ ఉన్నందున రాజకీయ ఉపన్యాసాలు లేవు**

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి (బైండ్ల లక్ష్మణ్)

బుధవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో జూన్ 02 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు ,సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమావళికి లోబడి వేడుక నిర్వహించాలని తెలంగాణ కొత్త రాష్ట్రంగా ఏర్పడి 2024 దశాబ్ద సంవత్సరం కావడంతో జిల్లాలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పతాక ఆవిష్కరణ గావించాలని సూచించారు. గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సర్పంచుల పాలన ముగిసిన సందర్భంలో ప్రత్యేక అధికారుల ద్వారా పతాకావిష్కరణ ఉంటుందని, అన్ని ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ అలంకరణ చేయాలని, అందరిని ఆహ్వానించాలని ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి ఎవరు కూడా ప్రవర్తించవద్దని సూచించారు.ఎమ్మెల్యేలు / మేయర్‌లు / జెడ్‌పి చైర్‌పర్సన్‌లు, చైర్‌పర్సన్ డీసీసీబీ మరియు డీసీఎంఎస్ , మున్సిపల్ చైర్‌పర్సన్‌ల కార్యాలయాల అధిపతులు వంటి ప్రముఖులందరూ తమ తమ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించవలసిందిగా వివరించారు.ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ఎలాంటి రాజకీయ ఉపన్యాసాలకు అవకాశం లేదన్నారు.అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులకు సెలవు లేదన్నారు.సమీకృత కలెక్టర్ కార్యాలయం లో జూన్ 2 న ఉదయం 9 గంటలకు కలెక్టర్ చేతుల మీదుగా పతాక ఆవిష్కరణ చేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకూ ఏకరూప దుస్తులు

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి (బైండ్ల లక్ష్మణ్)





స్థానిక పాపన్నపేట మండలం లోని పోచంపల్లి లో మహిళ స్వశక్తి సంఘం ఆధ్వర్యంలో లో నిర్వహిస్తున్న కుట్టు మిషన్ కేంద్రాన్ని బుదవారం కలెక్టరు సందర్శించరు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదివే విద్యార్థులకు నాణ్యమైన ఏకరూప దుస్తులు తయారు చేసే అందించాలని పాఠశాల పున ప్రారంభం అయ్యే లోపు ఏకరూప దుస్తులు తయారు చేసే పాఠశాల ప్రారంభం ఆయన తర్వాత విద్యార్థులకు అందించాలన్నారు.ఈ కార్యక్రమం లో తాహాసిల్దార్ లక్ష్మణ్ బాబు ఆర్ ఐ నాగరాజు సంబంధిత స్వశక్తి మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## కౌంటింగ్‌కు పకడ్బందీగా ఏర్పాట్లు

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్



స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో బుదవారం కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం నియమాలను పాటిస్తూ కౌంటింగ్ సిబ్బందికి పనిచేయాలన్నారు.ఓట్ల లెక్కింపు , పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ను పారదర్శకంగా నమోదు చేస్తూ ఎన్నికల సంఘం నియమాలను తుచ తప్పకుండా పాటించాలన్నారు.కౌంటింగ్ సిబ్బందికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించరు.కౌంటింగ్ వద్ద ఓట్ల లెక్కింపు ను డేమో రూపం లో సిబ్బందికి చూపించారు.మాస్టర్ ట్రైనర్ తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి శిక్షణ అందించారు.ఈ కార్యక్రమం లో జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి,కౌంటింగ్ సిబ్బంది,పాల్గొన్నారు.

## మంజీరా లో స్నానానికి వెళ్లి ఇద్దరి మృతి



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండలం బీర్కూరు గ్రామ శివారులో గల మంజీరా నదిలో స్నానానికి వెళ్లి ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. మంజీరా నదిలో ఐదుగురు స్నానానికి వెళ్లగా సరదాగా ఫోటోలు తీస్తుండగా ప్రమాదవశాత్తు నీటిలో పడిపోయారు. మృతుల్లో న్యాంత చంద్, పండరి (29)తోపాటు ఒక బాలుడు ఉన్నారు .పండరి మృతదేహం దొరక గా బాలుడి మృతదేహం కోసం పోలీసులు గాలిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియవలసి ఉంది.

## సంగీతం అటవీ ప్రాంతంలో అస్తిపంజరం లభ్యం



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ డివిజన్ పరిధి మహమ్మద్ నగర్ మండలంలోని సంగీతం అటవీ ప్రాంతంలోని షేర్ ఖాన్ పల్లి గ్రామ పరిధిలో బుధవారం ఒక అస్తిపంజరం లభ్యమైనట్లు బాన్సువాడ రూరల్ సీఐ కృష్ణ తెలిపారు. తుం కి పల్లి గ్రామానికి చెందిన గుమ్మడి రవీందర్(37) గా గుర్తించినట్లు ఆయన పేర్కొన్నారు. గత పదిహేను రోజుల క్రితమే మృతి చెంది పూర్తిగా అస్తిపంజరంల శవం ఉన్నట్లు తెలిపారు. అస్తిపంజరం వద్ద మద్యం బాటిళ్లు, విషం బాటిల్ లభ్యమైనదని తెలిపారు. మృతుని భార్య వదిలిపోయిందని, రెండు సంవత్సరాల ఒక కూతురు ఉన్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## క్రీడాకారులకు నెలవు మెదక్ జిల్లా

**క్రీడలు శారీరక మానసిక దృఢత్వానికి దోహదపడతాయి**

**40 మంది క్రీడాకారిణిలకు జాతీయ క్రీడాకారిణి భాగ్యమ్మతో ఫుట్బాల్ క్రీడలో తర్ఫీదు**

**వేసవి ఫుట్బాల్ క్రీడా శిక్షణ శిబిరాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి (బైండ్ల లక్ష్మణ్)



బుధవారం మెదక్ పట్టణంలో రాజీవ్ గాంధీ స్టేడియంలో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో మే 1న ప్రారంభమై, మే 31వ తేదీన ముగియనున్న సమ్మర్ ఫుట్బాల్ అండ్ అథ్లెటిక్స్ వేసవి క్రీడా శిబిరాన్ని క్యాంపును అదనపు కలెక్టర్ కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లతో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఫుట్బాల్ క్రీడను ప్రారంభిస్తూ క్రీడాకారిణి లను పరిచయం చేసుకుంటూ పలు సూచనలు చేశారు. ఫుట్బాల్ క్రీడలో మెదక్ జిల్లా నుండి చిన్న శంకరంపేట, హవేలీ ఘనపూర్, మెదక్, రామాయంపేట, వెలుదుర్తి, కొల్చారం మండలాల నుండి తెలంగాణ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలల 40 మంది విద్యార్థినిలకు ఉచిత భోజన వసతి సౌకర్యంతో జాతీయ క్రీడాకారిణి భాగ్యమ్మతో ఫుట్బాల్ క్రీడలో 30 రోజులపాటు తర్ఫీదు అందిస్తున్నామని తెలిపారు. శిక్షణా శిబిరం ఈనెల 31 తో ముగుస్తుందని చెప్పారు ప్రతి వ్యక్తి దైనందిక జీవితంలో వ్యాయామాన్ని దినచర్యగా తీసుకోవాలని తనకు ఇష్టమైన క్రీడలను తర్ఫీది తీసుకుని జిల్లా రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా గర్వించదగ్గ క్రీడాకారులుగా పేరు పొందాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు కూడా చదువులతో పాటు క్రీడలలో ప్రావీణ్యం సంపాదించాలన్నారు.ఈ కార్యక్రమంలో మెదక్ తాసిల్దార్ శ్రీనివాస్ ,యువజన క్రీడల నిర్వహణ అధికారి నాగరాజు సంబంధిత క్రీడా కారినిలు పాల్గొన్నారు

# విత్తనాలు, ఎరువులు, పురుగుమందులకు కొరత లేదు



**మెదక్ మున్సిపాలిటీ పరిధిలోని పి ఎస్ సి సి కేంద్రంలో పంపిణీ చేస్తున్న జీలుగు విత్తనాలలూ..**

**వివరాలను అడిగి తెలుసుకుంటున్న జిల్లా కలెక్టర్**

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి ( బైండ్ల లక్ష్మణ్ )

ఖరీఫ్ సీజన్ సాగు కోసం జిల్లాలో విత్తనాలు, ఎరువులు, పురుగు మందులకు కొరత లేదని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ స్పష్టం చేశారు. బుధవారం మెదక్ మున్సిపాలిటీ పరిధిలోని పి ఎస్ సి సి కేంద్రంలో పంపిణీ చేస్తున్న జీలుగు విత్తనాల వివరాలను మరియు సీడ్ అండ్ ఫెర్టిలైజర్స్ గురించి అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ సాగు పై ఖరీఫ్ సీజన్ సాగులో జిల్లాలో వరి 3,73, 509 ఎకరాలలో పంటలు సాగు అవుతాయిని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారని తెలిపారు.దీనిలో ముఖ్యంగా వరిపంట 327113, ప్రత్తి 40 619 ఎకరాలు, మొక్కజోన్న 2820 ఎకరాలు, కంది 1125 ఎకరాలు మరియు ఇతర పంటలు 1832 ఎకరాలు సాగుకు ప్రణాళికలు వేయడం జరిగిందని అన్నారు.ఈ మేరకు పక్కా ప్రణాళికతో సాగుకు సంబంధించి విత్తనాలు, ఎరువులు,



పురుగుమందులు అందుబాటులో ఉ ండేలా అన్ని చర్యలు తీసుకున్నామని వివరించారు. ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం రైతులకు ఎరువులు దుకాణాల డీలర్లు ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతం 32088 ప్యాకెట్ల పత్తి విత్తనాలు డీలర్ల దుకాణాలలో అందుబాటులో ఉన్నావని తెలిపారు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని స్పష్టం చేశారు. ప్రతి డీలర్ లైసెన్స్ రెన్యువల్ చేసుకోవాలని,తమ దుకాణంలోని స్టాక్ వివరాలు బోర్డు పై ప్రదర్శించాలని, వాటి వివరాలు ఆన్లైన్ లో ఎంట్రీ చేయాలని సూచించారు. గడువు ముగిసిన ఎరువులు,విత్తనాలు, పురుగు మందులు అమ్మవద్దని పేర్కొన్నారు.ప్రతి అమ్మకానికి సంబంధించి రసీదు రైతులకు అంద జేయాలని కలెక్టర్ తెలిపారు. రైతులు కూడా తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని సూచించారు. రైతులు డీఏపీ వాడాలని పిలుపు నిచ్చారు. నకిలీ విత్తనాలు ఎక్కడైనా విక్రయిస్తునట్టు సమాచారం ఉంటే సంబంధిత అధికారులకు తెలియజేయాలని కోరారు. పోలీసులు, వ్యవసాయ అధికారులు, దుకాణాల డీలర్లు కలిసి వీటిని అరికట్టాలని సూచించారు. నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు బాగుంటేనే అందరం బాగుంటామని వివరించారు. అనంతరం డీలర్ల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.చ్చిరొట్ట విత్తనాలు నాటుటకు జూన్ రెండవవారం వరకు సమయం ఉన్నదని రైతులు గుర్తించాలన్నారు.పచ్చిరొట్ట పంటలు మెదక్ జిల్లాలో 6400 క్వింటాల్ అవసరం అవుతాయని ప్రణాళిక వేసుకోవడం జరిగిందని. దీనికి గాను ఇప్పటి వరకు 4462 క్వింటాళ్లు పచ్చి రొట్ట విత్తనాలు రైతులకు అందించడం జరిగింది.మిగిలిన 1938 క్వింటాళ్ల విత్తనం కూడా వారం రోజులలో రైతులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు కావున రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అందరికీ సరిపడా విత్తనాలను అంద చేయుటకు చర్యలు చేపట్టామని తెలిపారు ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు..

## ప్రతిష్టాత్మకమైన శబరిమలై మహాపాదయాత్ర తేదీలో విడుదల..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నుంచి శబరిమల పాదయాత్రగా వెళ్లే తేదీలను బుధవారం గురు స్వామి గురు వినయ్ కుమార్ అయ్యప్ప ఆలయంలో విడుదల చేశారు. శబరిమల పాదయాత్ర వచ్చేవారు ఆ తేదీల అనుగుణంగా తిరిగి వచ్చేందుకు రైల్వే టికెట్లు బుక్ చేసుకోవాలని ఆయన కోరారు. పాదయాత్రకు వచ్చే వారిని పరిమిత సంఖ్యలోనే తీసుకెళ్తామని అక్టోబర్ 28న బాన్సువాడ నుంచి పాదయాత్ర ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు. గత సంవత్సరం 350 మంది పాదయాత్ర చేశారని అన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

గురువారం,
30-05-2023



# ప్రతి విద్యార్థి పాఠశాలల్లోనే ఉండాలి

## బడిబాట కార్యక్రమానికి సన్నద్ధం కావాలి

**అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు త్వరితగతిన పూర్తి చేయాలి**

**పాఠశాలలు తెరిచే నాటికి యూనిఫామ్ సిద్ధం చేయాలి**

**నాణ్యమైన గుణాత్మక . విద్య ప్రతి విద్యార్థికి అందించడమే లక్ష్యం**

**పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ జిల్లాలకు సరఫరా అయిన స్థితి**

**హైదరాబాదు నుండి విద్యాశాఖ విధివిధానాలపై జిల్లా కలెక్టర్లతో సెల్ కాన్ఫరెన్స్ నిర్వహణ**

**విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి బుర్ర వెంకటేష్ గౌడ్**



టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి

బుధవారం విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాలోని జిల్లా కలెక్టర్లతో సెల్ కాన్ఫరెన్స్ నిర్వహించి ఈ విద్యా సంవత్సరంలో విద్యా ప్రమాణాలు అమలు, అమ్మ ఆదర్శ పాఠశాలల మరమ్మతుల పనుల పురోగతి, పాఠశాల తెరిసేలోపు విద్యార్థులకు నాణ్యమైన ఏకరూప దుస్తులు తయారు చేసి అందివ్వటం,బడిబాట కార్యక్రమం నిర్వహణ, సంబంధిత విషయాలపై విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం గౌడ్ పలు జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు సలహాలు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన గుణాత్మక విద్యను అందించాలని లక్ష్యంతో అధికారులు సంసిద్ధంగా ఉండాలని ప్రతి విద్యార్థి పాఠశాలల్లో ఉండాలి, వారికి విద్య అందాలి, అనే దృఢ సంకల్పంతో అంకుటిత దీక్షతో పనిచేయాలని చెప్పారు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, సరఫరా విధానాన్ని విద్యాశాఖ అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఏకరూప దుస్తులు త్వరితగతిన మహిళా సంఘాల ద్వారా కుట్టించి నిర్దేశిత గడువు తేదీలోగా సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల మరమ్మత్తుల పనులు జిల్లాల వారీగా పురోగతిని అడిగి తెలుసుకున్నారు.బడిబాట కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించడానికి మూడు కేటగిరీలు వారీగా విద్యార్థిని విద్యార్థులను గుర్తించాలని బడులు తెరిచే సమయానికి అంతా సిద్ధం చేసుకోవాలని పలు సూచన చేశారు విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ఏర్పాటు చేసిన సెల్ కాన్ఫరెన్స్లో మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏకరూపు దుస్తుల విషయంలో జిల్లాకు ఇచ్చిన 78,000 లక్ష్యంగా మహిళ స్వశక్తి సంఘాల 900 టైలర్స్ కుట్టు పని నడుస్తుందాన్నారు. మహిళా సంఘాలు 900 మంది దర్జీలను ఏర్పాటు చేసుకుని ప్రతిరోజు 9000 యూనిఫార్మ్స్ కుట్టే విధంగా చర్యలు చేపట్టాలని సమయం దగ్గర పడుతున్నందున త్వరితగతిన యూనిఫార్మ్స్ అందివ్వాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిని కలెక్టర్ ఆదేశించారు. త్వరలో లక్ష్యాన్ని పూర్తి ఛేదించాలన్నారు అమ్మ ఆదర్శ పాఠశాలల పురోగతి పనులను క్షేత్రస్థాయిలో జిల్లా పాలన యంత్రాంగం సందర్శించి పూర్తయ్యేలా చర్యలు చేపట్టామని పంచాయతీ సెక్రటరీలు మండల విద్యాశాఖ అధికారుల సమన్వయ సమావేశం ఈనెల 31వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఆ సమావేశంలో ఈ విద్యా సంవత్సరం చేపట్టబోయే విధివిధానాలపై చర్చించి బడిబాట కార్యక్రమం నిర్వహణపై పలు సూచనలు సలహాలు అందించడం జరుగుతుందని చెప్పారు. విద్యా విధానాలను ప్రతిరోజు చేపట్టబోయే కార్యక్రమాలను వాట్సాప్ గ్రూప్ లో పొందుపరచాలన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే బైండోవర్ కేసులు నమోదు

**-విత్తన దుకాణాలు ఆకస్మిక తనిఖీలు**

**-వ్యవసాయ పోలీస్ శాఖల ఆధ్వర్యంలో తనిఖీలు**



టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ

మండల పరిధిలోని చంద్రుగొండ, రావికంపాడు, పోకలగూడెం, గ్రామాల్లోని విత్తన షాపులను బుధవారం వ్యవసాయ శాఖ పోలీస్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా షాపు యజమానులకు పలు సూచనలు చేశారు.. ఈ సందర్భంగా అగ్రికల్చర్ ఏవో జి వినయ్ మాట్లాడుతూ.. విత్తన డీలర్లు రైతులకు నాణ్యమైన విత్తనాలను విక్రయించాలన్నారు. రైతులకు విత్తనాలకు సంబంధించిన బిల్లును కచ్చితంగా ఇవ్వాలన్నారు. రైతులు కోలుగోలు చేసిన విత్తన వివరాలను ఆ బిల్లుపై తప్పనిసరిగా పొందుపరచాలన్నారు. రైతులు బిల్లు తీసుకునే సమయంలో బిల్లుపై తప్పనిసరిగా సంతకం చేసి ఆ బిల్లును తమ వద్దే ఉంచుకోవాలన్నారు. అనుమతులు లేని విత్తనాలను కొనుగోలు చేసి మోసపోవద్దన్నారు. సబ్ ఇన్స్పెక్టర్ మాచినేని రవి మాట్లాడుతూ... ప్రభుత్వం సూచించిన విత్తనాలనే విత్తన డీలర్లు విక్రయించాలన్నారు. అలా కాదని నకిలీ విత్తనాలను ఎవరు విక్రయించిన అట్టి వారిపై బైండోవర్ కేసులు నమోదు చేయడం పాటు చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే షాపుల యజమానుల ప్రమేయం లేకుండా ఎవరైనా బయట వ్యక్తులు వచ్చి గ్రామాల్లో విత్తనాలు అమ్మితే వెంటనే పోలీసు వారికి లేదా వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. రైతులు కూడా విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ తనిఖీల్లో వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖ, సిబ్బంది పాల్గొన్నారు.

## అమెరికన్ తెలుగు సాంస్కృతిక సమావేశంలో ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ నిర్వహించిన సాంస్కృతిక సమావేశంలో ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ గ్రామాలలో కనుమరుగైన సాంస్కృతిక సాంప్రదాయాలను పునరుద్ధరించాలని ఎన్ఆర్ఐ మిత్రులను కోరారు. తెలంగాణ రాష్ట్రం లోని గ్రామాల్లో కనీస మౌలిక సదుపాయాల కోసం ఎన్ఆర్ఐ సోదరులు తమ వంతు సహకారం అందించాలని సూచించారు. తరువాత ఆర్మూర్ అసెంబ్లీ సెగ్మెంట్కు సంబంధించి, లకంపల్లి సెజ్ను ప్రోత్సహించడంలో పెట్టుబడులతో ముందుకు రావాలని కోరారు. అదేవిధంగా లక్కంపల్లి సెజ్ తో పాటు ఆర్మూర్ అసెంబ్లీ సెగ్మెంట్లో మండలాల వారీగా కుటీర పరిశ్రమలు, ఇండస్ట్రీల స్థాపనకు కృషి చేసి స్థానిక నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలిపించాలని కోరారు. అందుకు గాను ఎన్ఆర్ఐ సోదరులు కూడా సానుకూలంగా స్పందించారు. అనంతరం ప్రత్యేక అతిథిగా హాజరైన ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డిని సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

## రాష్ట్రస్థాయిలో ఇందూరు కవులకు ఘన సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్



తెలంగాణ సారస్వతపరిషత్తు ఆధ్వర్యంలో హైద్రాబాద్ లో జరిగిన రాష్ట్రస్థాయి బాలసాహిత్య సమ్మేళనంలో జిల్లా కవులు ఇందూరు జిల్లా బాలసాహిత్య వేదిక అధ్యక్షులు డాక్టర్ కాసర్ల నరేశ్ రావు, కార్యదర్శి డాక్టర్ శారద లను ఘనంగా సత్కరించారు. పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షతన జరిగిన ప్రారంభ సమావేశంలో ముఖ్యాతిథి పద్మభూషణ్ వరప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా "భాషాసాహిత్య వైభవం" అనే పుస్తక ఆవిష్కరణ జరిగింది. ఈ పుస్తక రూపకల్పనలో రచయితగా పాల్గొన్న డాక్టర్ కాసర్లను అతిథులు ఘనంగా సన్మానించారు. తదనంతరం జరిగిన సభలో "బడిలో తెలుగుభాష "అనే అంశం మీద జరిగిన చర్చాగోష్టిలో డాక్టర్ శారద తన అభిప్రాయాన్ని వేదిక మీదుంచారు. వీరికి అతిథుల చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విశిష్టాతిథులు పూర్వ ప్రభుత్వ సలహాదారులు డాక్టర్ కె. వి. రమణాచారి, డాక్టర్ దాసరి వెంకటరమణ, గరిపల్లి అశోక్ తెలంగాణ సారస్వత పరిషత్ కార్యదర్శి జె. చెన్నయ్య, మొలక పత్రిక సంపాదకులు సూరి, బాలసాహితీవేత్తలు చొక్కారపు వెంకటరమణ, పైడిమర్రి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సభలో నిజామాబాద్ కవులు చింతల శ్రీనివాస్ గుప్త, కైరంకొండ బాబు, బాలసాహిత్య పరిశోధకులు సిరిపురం సురేందర్ పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ నాయకత్వంలోనే విప్లవాత్మక మార్పులు సాధించాం

**కాశీ పట్టణంలో బిజెపి తెలంగాణ అగ్రనాయకుల ప్రచారంలో**

**అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కాశి పట్టణంలోని 90వ డివిజన్ లో నరేంద్రమోదీకి మద్దతుగా బిజెపి తెలంగాణ అగ్రనాయకులైన జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటెల రాజేందర్, బిజెపి తెలంగాణ శాసనసభపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఇందూర్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా, ముధోల్ ఎమ్మెల్యే రామారావు పాటిల్ బ్రాహ్మణ సంఘాలతో సమావేశం అయ్యారు. అనంతరం ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా మాట్లాడుతు భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోదీ నాయకత్వంలో అనేక విప్లవత్మక విజయాలు సాధించమని, ఇంకా సాధించవలసినవి చాలా ఉన్నాయని, అవి కేవలం నరేంద్ర మోదీ, బిజెపితోనే సాధ్యం అని ఆయన చెప్పారు. ఈ భారత దేశాన్ని విశ్వగురువుగా చూడాలన్నా, మన ఆర్థిక వ్యవస్థ 3వ స్థానానికి రావాలన్న, ఈ దేశం ప్రపంచ దేశాలలో అన్ని రంగాలలో మొదటి స్థానంలో ఉండాలన్నా, ఈ దేశమే తన కుటుంబంగా భావించే నాయకుడు నరేంద్ర మోదీతోనే సాధ్యం అవుతుందన్నారు. హిందువుల 500 ఏళ్ల నాటి కల అయోధ్య రామమందిర నిర్మాణం ఆ మహానుభావుడితోనే సాధ్యం అయిందని, బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చాకే అనేక సంక్షేమ పథకాలు చిట్టాచివరి పేదోనికి నేరుగా చేరుతున్నాయని, దేశమంతా మరోసారి మోదీ నాయకత్వాన్ని కోరుకుంటుందని, ఇక్కడ ఉన్న తెలుగువారు అందరు మోదీకి మద్దతు తెలిపి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇందూర్ బిజెపి జిల్లా ఉపఅధ్యక్షుడు నాగోళ్ళ లక్ష్మీనారాయణ, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బెంగళూరు రేవ్ పార్టీ కేసు.. రెండోసారి నటి హేమకు నోటీసులు

బెంగళూరు రేవ్ పార్టీ కేసులో నటి హేమకు మరోమారు బెంగళూరు సిసిబి పోలీసులు నోటీసులు పంపారు. జూన్ 1న స్వయంగా హేమ విచారణకు హాజరు కావాలని నోటీసులో వెల్లడించారు. ఈ నెల 27న కేసు విచారణకు హాజరుకావాలని అదే నెల 25న హేమతో సహా 8 మందికి పోలీసులు నోటీసులు పంపించారు. కానీ నటి హేమ మాత్రం విచారణకు హాజరు కాలేదు. అనారోగ్య కారణా లు చూపుతూ విచారణకు ఒక వారం గడువు కావాలని కోరింది. దీంతో సిసిబి పోలీసులు మరో నోటీసును విచారణకు జూన్ 1న విచారణకు హాజరు కావాల్సిందిగా పంపించారు. మే 20వ తేదీ రాత్రి బెంగళూరు శివార్లలోని హెబ్బగోడి పోలీస్ స్టేషన్ పరిధిలోని జిఆర్ ఫామ్ హౌస్లో రేవ్ పార్టీ జరిగింది. ఈ విషయంపై సిసిబి పోలీసులు తెలుసుకుని దాడి చేశారు. ఈ దాడి జరిగిన తర్వాత ఘటనాస్థలంలో కొన్ని మాదకద్రవ్యాలు, ఎపి ఎంఎల్ఎ పాసు ఉన్న కారు కూడా లభ్యమయ్యాయి.

## ధాన్యం నిర్లక్ష్యాన్ని సహించేది లేదు

**వారం రోజుల్లో ధాన్యం కొనుగోలు పూర్తి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

జిల్లాలో ధాన్యం కొనుగోళ్ళు వారం రోజుల్లో జిల్లాలో అన్నీ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు పూర్తి చేసి మిల్లులకు తరలించటం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలియజేశారు.ఈరోజు పాపన్నపేట మండలంలోని కొత్తపల్లి పరిధిలోని మిన్పూర్ కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సిబ్బంది నిర్లక్ష్యాన్ని సహించేది లేదన్నారు.ఈ సీజన్లో మిన్పూర్ కొనుగోలు కేంద్రంలో 125 రైతుల నుండి 4848.00 క్వింటాళ్ళ ధాన్యం కొనుగోలు చేయటం జరిగినదని ఈ కొనుగోలు కేంద్రం నందు మిగిలి ఉన్న ధాన్యాన్ని మూడు రోజుల్లో కొనుగోలు పూర్తి చేసి మరియు మిల్లులకు తరలింపు పూర్తి చేయాలని నిర్వహకులను ఆదేశించారు.గత యాసంగి సీజన్లో జిల్లాలో ఈరోజు నాటికి 1,96,943.480 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయటం జరిగింది మరియు 410 కొనుగోలు కేంద్రాలలో పదమూడు (31) కొనుగోలు కేంద్రాలలో మాత్రమే ధాన్యం కొనుగోలు పూర్తి చేసారు.కానీ ప్రస్తుతం జిల్లాలో మొత్తం 410 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఇప్పటివరకు 2,60,381.440 మెట్రిక్ టన్నుల వరిధాన్యం 61108 రైతుల వద్ద నుండి కొనుగోలు చేసి రూ.448.18 కోట్లు చెల్లించడం జరిగింది మరియు 274 కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు పూర్తి అయ్యిందని తెలిపారు.జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగుతుందని సంతృప్తి వ్యక్తం చేశారు. కలెక్టర్ వెంట పాపన్నపెట్ తహసిల్దార్ లక్ష్మణ్ బాబు, నాగరాజు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## వీరసావర్కర్ దేశ భక్తి నేటి యువతకు ఆదర్శం




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

వినాయక దామోదర్ వీర సావర్కర్ 141వ జయంతి సందర్భంగా నిజామాబాద్ జిల్లా కోర్ట్ ఆవరణలోని బార్ అసోసియేషన్ హాల్లో ఆయన చిత్రపటానికి అధ్యక్షుడు జగన్మోహన్ గౌడ్ పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మాతృభూమి కోసం మరణం కూడా జననం లాంటిదని వీర సావర్కర్ స్వతంత్ర ఉద్యమంలో తన దేశభక్తిని చాటారని పేర్కొన్నారు. వీర సావర్కర్ 1883 మే 28 మారసాలని నాసిక్ బగల్పూర్ గ్రామంలో జన్మించి తన చిన్నతనం నుండే స్వతంత్ర ఉద్యమం పట్ల ఆకర్షితుడై బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా"ఫ్రీ ఇండియా సొసైటీ"సంస్థను స్థాపించి స్వతంత్రం సాధించడానికి గెరిల్లా యుద్ధం లాంటిది అవసమని ఆ దిశగా యువతను ఆలోచంబ చేసినరని "తల్వార్ " పత్రిక అభినవ భారత విప్లవ సమాజం అనే పత్రిక స్థాపించి తన రచనల ద్వారా స్వతంత్ర ఉద్యమానికి స్ఫూర్తిగా నిలిచారని,తాజాద్రోహం కింద బ్రిటిష్ ప్రభుత్వం ఆయనకు విధించిన జైల్ శిక్ష అండమాన్ నికోబార్ దీవుల్లో జైల్ శిక్ష అనుభవించిన జీవితాన్ని దేశం కోసం నడిపించాలని ఆయన దేశ భక్తి యువత ఆదర్శం తీసుకోవాలని కోరారన్నారు. ఈ కార్యక్రమం న్యాయవాదులు రాజ్ కుమార్ సుబేదార్, పడేగేల వేంకటేశ్వర్,మానిక్ రాజ్, ఈ. జైసింహ, పులి జైపాల్, వి. ఎం. మహేష్, బిట్ల రవి, చిన్యనాయక్, సంతోష్ నాగ్, సాయిప్రసాద్, శ్రీనివాస్,సుదర్శన్ రావు పాల్గొన్నారు.

## ప్రజల దాహార్తిని తీర్చిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



ఎండాకాలం దృష్ట్యా బోధన్ మండలంలోని పలు గ్రామాల్లో త్రాగు నీటి ఎద్దడి నివారణకు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేక చర్యలు చేపట్టారు.బోధన్ మండలం ఊట్ పల్లి గ్రామంలోని 11,12 వ వార్డుల్లో త్రాగునీటి సమస్య ఉండడంతో కాంగ్రెస్ నాయకులు టప్పా సాయిలు,సాయిరెడ్డి,అశోక్ రెడ్డి లు చరవాణి ద్వార ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించి రాత్రికి రాత్రి బోర్ మోటార్ ను పంపించి బోర్ వేయించి ప్రజలకు త్రాగునీటి సమస్య ఇబ్బంది లేకుండ చేసిన బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.ఇందుకు సహకరించిన భవాని పెట్ నవీన్ కు గ్రామస్థులు ప్రత్యేక ధన్యావాదాలు తెలిపారు.బోర్ వేయించి ప్రజల దాహార్తి తీర్చిన మహానుభావుడు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అని కొనియాడారు.ఈ సంధర్భంగా సీనియర్ నాయకులు సాయిలు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన 5 నెలల్లోనే పాఠశాలల్లో విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులకు గురి కావద్దని పాఠశాలల మరమ్మత్తులకు,మరుగుదొడ్ల నిర్మాణలకు నిధులు మంజూరు చేశారన్నారు.ఈ కార్యక్రమంలో డివి.సంతోష్, నరేందర్ గౌడ్,బోయి తిరుమలేశ్,గంగాధర్,ఆటో పాశ,వినోద్,శంకర్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## లాసెట్ హాల్ టికెట్లు విడుదల

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో న్యాయవిద్యలో ప్రవేశాలకు జూన్ 3వ తేదీన నిర్వహించనున్న టిఎస్లాసెట్, పిజిఎల్సెట్ ప్రవేశ పరీక్ష హాల్ టికెట్లు విడుదలయ్యాయి. మూడేళ్ల ఎల్ఎల్బి, ఐదేళ్ల ఎల్ఎల్బిలో ప్రవేశాలకు నిర్వహించే లాసెట్కు రాష్ట్రవ్యాప్తంగా 68 పరీక్షా కేంద్రాలు, ఎల్ఎల్ఎంలో ప్రవేశాలకు నిర్వహించే పిజిఎల్సెట్కు 50 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు లాసెట్ కన్వీనర్ బి.విజయలక్ష్మి తెలిపారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం, 30-05-2023
4

# మంజీరాలో కొనసాగుతున్న అక్రమ ఇసుక దందా..

- హద్దులు లేకుండా విచ్చలవిడిగా తవ్వకాలు..
- కాలి కుర్చీలతో దర్శనమిస్తున్న టిఎస్ఎండిసి చెకింగ్ పాయింట్..
- పరిమితిని మించి నీటిలో నుండి ఇసుకను తీయడం..
- రోడ్డుపైన ట్రాఫిక్ వలన ప్రజలు ఇబ్బంది..
- లారీ డ్రైవర్లు రోడ్డు పక్కనే పొలాలలో ప్లాస్టిక్ బీరు సీసాలు పారవేయడం..
- ఆందోళన చెందుతున్న రైతులు పట్టింపులేని అధికార యంత్రాంగం..





టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ డివిజన్ పరిధిలోని బీర్కూర్, బిచ్కుంద, మంజీర నది నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారుమంజీరా లో మళ్లీ అక్రమ దందాకు తెరలేచింది. ప్రతిరోజు వందల సంఖ్యలో ఎలాంటి వేబీలు లేకుండా జీరోగా ఇస్కాను నింపుతూ తమ దందాను మూడు పూలు ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారు.

### టీఎస్ ఎండిసీ పేరుకే...

నామమాత్రంగా ఎలాంటి తనిఖీలు చేపట్టకుండా కనీసం వెయిట్ బ్రిడ్జి పైకి ఒక్క లారీ కూడా తూకం వేయకపోవడం వేబీలను ఉన్నాయా లేవా అని కూడా చూడకుండా కొనసాగిస్తుండడం ఇక్కడ గమనారం. దీంతో పాటు రైతులు నానా ఇబ్బందులు పడుతున్న వీరి అక్రమ అర్జన దేయంగా తమ దందాను కొనసాగిస్తూ ట్రాఫిక్కు సైతం ఇబ్బందులు తలపెడుతున్నారు. పరిమితికి మించి ఇసుకను నింపుతూ ఓవర్లోడుతో వెళుతున్న ఏ ఒక్కరు ఇటువైపు చూడకపోవడం వెనక అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రతిరోజు చుట్టుపక్కల రైతులతో చిన్న చిన్న గొడవలు జరుగుతున్న సంబంధిత అక్రమార్కులు వారికి ముడుపులు ముట్టజెప్పి తమ దందాను దర్జాగా కొనసాగిస్తున్నారు. సమయపాలన లేకుండా అర్ధరాత్రి వరకు మంజీరా నుంచి వాహనాలు బయటకు వస్తున్న సంబంధిత అధికారులు ఇటువైపు చూడడం లేదు దీంతో అక్రమ ఇసుక వ్యాపారస్తులకు ఆడింది ఆట పాడింది పాటగా మారింది. ఒక పాయింట్ పేరు చెప్పుకొని చుట్టుపక్కలంతా ఎలాంటి హద్దులు లేకుండా తవ్వకాలు కొనసాగిస్తుండడం పట్ల స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలు అనుమతులు తవ్వకాలకు ఎక్కడున్నాయి. ఎక్కడి నుంచి తవ్వకాలు చేపడుతున్నారు. అని సంబంధిత అధికారులు ఈ విషయంపై దృష్టి సాధించడం లేదని, కనీసం హద్దులు కూడా చూపించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అటువైపుగా వెళ్లే వాహనాలకు తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు పడుతున్న ఎవరు నోరు మెదపడం లేదు .ఇప్పటికైనా సంబంధిత ఉన్నతగా అధికారులు మంజీరా పై దృష్టి సాధించి నిబంధనలకు లోబడి లారీలు నడిచేలా చర్యలు చేపట్టాలని నిబంధనలను అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు చేపట్టాలని పలువురు మేధావులు అభిరాయపడుతున్నారు. దీనితోపాటు ఆ చుట్టుపక్కల పొలాలలో లారీ డ్రైవర్లు బీరు సీసాలు పారవేయడంతో నాటు వేసే సమయంలో అవి కేజీవిల్లో పగిలిపోయి నాటు వేసే వారి కాళ్లకు గుచ్చుకుంటున్నాయి. ఇది ఎన్నిసార్లు చెప్పిన వినిపించుకోవడం లేదు. ఇప్పటికైనా అక్రమ ఇసుక రవాణా పైన కఠిన చర్యలు తీసుకొని రైతులను కాపాడుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఓట్ల లెక్కింపులో ఏ చిన్న పొరపాటుకు ఆస్కారం ఉండకూడదు

**కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

**సి.పి తో కలిసి కౌంటింగ్ సెంటర్ పరిశీలన**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ఓట్ల లెక్కింపు ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లు ఉండకూడదని, నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో పోలైన ఓట్ల లెక్కింపు కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేశామని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. డిచ్పల్లి లోని సీఎంసీ కళాశాలలో కొనసాగనున్న ఓట్ల లెక్కింపును పురస్కరించుకుని కలెక్టర్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ తో కలిసి కౌంటింగ్ సెంటర్‌ను పరిశీలించారు. పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని ఆయా అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా కౌంటింగ్ కోసం చేసిన ఏర్పాట్లను నిశితంగా పరిశీలన జరిపారు. కౌంటింగ్ హాళ్లలో ఏర్పాటు చేసిన టేబుళ్లు, బారికేడ్లు, సిసి కెమెరాలు, స్ట్రాంగ్ రూంల వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఏ చిన్న తప్పిదానికి సైతం తావులేకుండా కౌంటింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా అప్రమత్తతో విధులు నిర్వర్తించాలని సూచించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరందు, సహాయ రిటర్నింగ్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులున్నారు.

## నాశిరకం మందులు, నకిలీ విత్తనాలు అమ్మితే, కఠిన చర్యలు

**మండల వ్యవసాయ అధికారిని పి. పద్మ**



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ మండల కేంద్రములో .గ్రోమోర్, వీరాభద్ర, లక్ష్మి నరసింహ ఏజెన్సీలను, ప్రాథమి క వ్యవసాయ సహకార సంఘం గోదామును, మండల కార్యాలయము ముందుగల అగ్రోస్ సేవ కేంద్రాన్ని, మండల వ్యవసాయ అదికారి పి. పద్మ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భముగా నకిలీ విత్తనాలు, నాసిరకం మందులు అమ్మినట్లయితే చట్టప్రకారం కఠిన చర్యలు యుంటాయాని అన్నారు. విత్తనాలు, మందులు, రైతు కొనుగోలు చేసినతరువాత తప్పని సరిగా బిల్లు ఇవ్వాలన్నారు. ప్రతిరోజూ అమ్మకాల పట్టిక మెయిన్టెన్ చేయాలని. సూచించారు.

## అయ్యప్ప స్కానింగ్ సెంటర్ అక్రమాలపై చర్యలు తీసుకోవాలి



**ఇందూరు వినియోదారుల సమాఖ్య ఆధ్వర్యంలో ఫిర్యాదు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

అయ్యప్ప స్కానింగ్ సెంటర్ లో జరిగిన అక్రమాలపై చర్యలు తీసుకోవాలని నిజామాబాద్ ఇందూర్ వినియోగదారుల సమితి ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో ఫిర్యాదు చేశారు. నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు పెందోట అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి సందు ప్రవీణ్, సంయుక్త కార్యదర్శులు మహాదేవుని శ్రీనివాస్, గైని రత్నాకర్ లు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజామాబాదు నగరంలో గల అయ్యప్ప స్కానింగ్ సెంటర్ తో పాటు నిజామాబాదులో ఇంకా అనేక సెంటర్ లు సరియైన అనుమతులు లేకుండా, ఆసుపత్రులకు అనుబంధంగా స్కానింగ్ సెంటర్ లపై అధికారులు తనిఖీలు నిర్వహించాలని కోరారు. అయ్యప్ప సెంటర్ ఆసుపత్రి యాజమాన్యం పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. స్కానింగ్ సెంటర్ల అక్రమాలు వినియోగదారుల రక్షణ చట్టం 2019 పరిధిలోకి వస్తాయని, నిజామాబాద్ లో జరిగిన సంఘటన పై ఆయా సెంటర్ ల యాజమాన్యంపై (కేవలం సిబ్బందిపై మాత్రమే కాదు) కఠిన చర్యలతో పాటు అవసరమని అన్నారు. భాదితులు వినియోగదారుల కమీషన్ లో ఫిర్యాదు చేస్తే మానసిక వేదనకు నష్టపరిహారం పొందే అవకాశం ఉందని అన్నారు. భాదితులు ఆయా జిల్లాల కలెక్టర్ లకు ఫిర్యాదు తోపాటు వినియోగదారుల మండలి రాష్ట్ర కమిటీ email: scpconsumer@gmail.com ద్వారా, వాట్సాప్ నెం. 94403 28239 లో ఫిర్యాదుల ద్వారా సంప్రదించవచ్చని వినియోగదారుల ప్రతినిధులు తెలిపారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వాహనాల పట్టివేత..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వాహనాలు పట్టుకున్నట్లు బోధన్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ వరుణ్ తెలిపారు. బోధన్ మండలంలోని ఖండ్గావ్, సిద్దాపూర్ గ్రామాల నుండి కల్దుర్కి మీదుగా ట్రాక్టర్ల ద్వారా మంగళవారం బోధన్ పట్టణానికి, టిప్పర్ల ద్వారా బుధవారం వేకువ జామున నిజామాబాద్ జిల్లా కేంద్రానికి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో అట్టి వాహనాలను పట్టుకుని బోధన్ తహసీల్దార్ కార్యాలయానికి తరలించడం జరిగిందని వరుణ్ చెప్పారు. ఈ సందర్భంగా బోధన్ తహసీల్దార్ గంగాధర్ మాట్లాడుతూ ఇసుక, మొరం, మట్టి అక్రమ రవాణా చేస్తూ వాహనాలు పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## టిఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నలుగురికి సన్మానం



**మాజీ సైనికుడు అశోక్, ఉత్తమ రైతు అశోక్ లను సన్మానించిన ఫౌండేషన్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

టిఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ కళాశాల పాదచారుల సంఘం, సీనియర్ సిటిజన్స్ సంపూర్ణ సహకారంతో జై జవాన్ జై కిసాన్ పేరుతో పలువురికి ఘన సన్మానాలు నిర్వహించారు. పాలిటెక్నిక్ మైదానంలో వాకర్స్ కూర్చుండే ప్రదేశంలో సైనికులకు వందనం, రైతులకు నీరాజనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మాజీ సైనికుడు కాంబ్లే అశోక్, బోర్గాం కు చెందిన రైతు దాసరి అశోక్ వారి సేవలను గుర్తించి ఘనంగా సన్మానించారు. అయితే పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో వాకింగ్ ట్రాక్ వెంబడి చుట్టూరా మైదానంలో వేలాది మొక్కలను ఏళ్ల తరబడి రక్షిస్తు స్వచ్ఛందంగా సేవలందిస్తున్న మాజీ సైనికుడు కాంబ్లే అశోక్ ను సన్మానించుకోవడానికి అంగీకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ఆర్గానిక్ వ్యవసాయ పంటలను పండిస్తున్న బోర్గాం కు చెందిన రైతు దాసరి అశోక్ ను టిఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ తాటి వీరేశం, వైస్ చైర్మన్ తాటి అశోక్ కుమార్, కోశాధికారి తాటి సత్యనారాయణ, తాటి లత కుటుంబ సభ్యులతో కలిసి సన్మానించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. నీల లక్ష్మణ్ చొరవతో ఈ కార్యక్రమాన్ని రూపొందించామన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ చైర్మన్ మున్సిపల్ కార్పొరేషన్ ముక్క దేవేందర్ గుప్తా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రత్యేక ఆహ్వానితులుగా జిల్లా సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షుడు జి. మోహన్, కార్యదర్శి దివాకర్ రెడ్డి, గౌరవ అతిథులుగా వినియోగదారుల సంఘం రాజేశ్వరరావు, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, కార్యదర్శి రణవీర్ రెడ్డి, జగత్ రెడ్డి, పి. చిన్నయ్య, బి. రాజ రావు, కే. సత్యానందం, కే. సి. హెచ్. జేమ్స్, లక్ష్మారెడ్డి, బి ప్రతాప్ రెడ్డి, పి. జనార్దన్ రెడ్డి, ఈశ్వరరావు, డాక్టర్ ఎల్. విజయ్ కుమార్, జి. అంజయ్య, గజవాడ ధర్మరాజు, రవీంద్రనాథ్, సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు

## ఆల్ ఇండియా ఇంటర్ ఇన్స్టిట్యూషనల్ నేషనల్ క్యారమ్ విజేతలు యోగేష్ పరదేశి, మంతషా ఇక్బాల్

**విజేతలకు ట్రోఫీలు బహుకరించిన ఏఐసిఎఫ్ జనరల్ సెక్రెటరీ భారతి, క్యాట్ అధ్యక్షుడు సంతోష్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



ఆల్ ఇండియా ఇంటర్నేషనల్ క్యారం సింగ్ పురుషుల సింగిల్స్ విభాగంలో యోగేష్ పరదేశి, మహిళల సింగిల్స్ విభాగంలో మంతషా ఇక్బాల్ విజేతలుగా నిలిచారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని దాస్ నగర్ లో గల నగరంలోని నవ్యభారతి గ్లోబల్ పాఠశాలలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సౌజన్యంతో నిర్వహిస్తున్న ఆల్ ఇండియా ఇంటర్ ఇన్స్టిట్యూషనల్ క్యారం టోర్నీ పురుషుల ఫైనల్స్ విభాగంలో యోగేష్ పరదేశి (పి ఎస్ పి బి), కే. శ్రీనివాస్ (పి ఎస్ పి బి) మధ్య జరిగిన మ్యాచ్ లో యోగేష్ పరదేశి 2 - 1 సెట్ల తేడాతో విజయం సాధించి టోర్నీ విజేతగా నిలిచాడు. మహిళల సింగిల్స్ ఫైనల్స్ లో మంతషా ఇక్బాల్ (ఏ ఏ ఐ), ఏం. కాజిమ (పి ఎస్ పి బి) మధ్య జరిగిన మ్యాచ్లో మంతషా ఇక్బాల్ 2-1 తేడాతో విజయం సాధించి టోర్నీ విజేతగా నిలిచింది. అదేవిధంగా వెటరన్స్ మహిళల విభాగంలో నాన్సీ అలెక్స్ ( నాబార్డ్), శోభ కామత్ ల మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్ లో నాన్సీ అలెక్స్ విజయం సాధించి వెటరన్ విజేతగా నిలిచింది. పురుషుల విభాగంలో సయ్యద్ మోసిన్ ఖాసిం ( జే ఐ ఎస్ ఎల్), శాంతి లాల్ (మహారాష్ట్ర) ల మధ్య జరిగిన మ్యాచ్ లో విజయం సాధించి టోర్నీ వెటర్న్ విజేతగా నిలిచాడు. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ క్యారమ్ అసోసియేషన్ కార్యదర్శి వీ. డి. నారాయణ్, ఆల్ ఇండియా క్యారమ్ ఫెడరేషన్ జనరల్ సెక్రెటరీ భారతి నారాయణ్, క్యారమ్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అధ్యక్షుడు క్యాతం సంతోష్ కుమార్ చేతుల మీదుగా ట్రోఫీలను బహుకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. టోర్నీ లోని మ్యాచ్ లు హొరాహొరీగా ఉత్కంఠ భరితంగా జరిగాయని తెలిపారు. ఓటమి చెందిన క్రీడాకారులు తమ ఓటమికి లోపాలను తెలుసుకొని మరింత కష్టపడి సాధన చేసి విజయాన్ని సొంతం చేసుకునేందుకు శ్రమించాలని కోరారు. అనంతరం టోర్నీ విజేతలుగా నిలిచిన జట్లకు, క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. టోర్నమెంట్ నిర్వహించడానికి సహకరించిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం టోర్నీ విజేతగా నిలిచిన క్రీడాకారులకు, రెఫరీస్, ఎంపైర్స్ లకు మెమెంటోలు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో నవ్యభారతి గ్లోబల్ స్కూల్ ప్రిన్సిపల్ కే. శ్రీదేవి, ఐఓసీఎల్ సేల్స్ అండ్ రిటైల్ మేనేజర్ మోహన్ కిషోర్, ప్రవీణ్, శోభన్ రాజ్ పాల్గొన్నారు.

## స్కానింగ్ సెంటర్‌లపై కలెక్టరేట్లో ఫిర్యాదు

**బిఎల్ పి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్**

**మెడికవర్, కీర్తి సాయి, షాహిన్ హాస్పిటల్స్, అయ్యప్ప స్కానింగ్ సెంటర్ పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కొన్ని ప్రైవేట్ హాస్పిటల్స్ యాజమాన్యాలు వైద్యం పేరుతో, స్కానింగ్ సెంటర్స్, ల్యాబ్స్, ఎంఆర్ఐ సెంటర్స్ నిర్వాహకులు స్కానింగ్ పేరుతో అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తూ ప్రజలను నిలువు దోపిడి చేస్తున్నారని బహుజన లెఫ్ట్ పార్టీ-బిఎల్ పి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్ జిల్లా కలెక్టర్ కు అందజేసిన పిర్యాదులో డిమాండ్ చేశారు. బిఎల్ పి జిల్లా కమిటి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేసిన అనంతరం దండి వెంకట్ విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో కొన్ని ప్రైవేట్ హాస్పిటల్స్ లలో అవసరం లేకున్నా విచ్చలవిడిగా టెస్ట్ ల పేరుతో ప్రజలను దోపిడి చేస్తున్నారని ఆరోపించారు. ఇటీవల కాలంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ హాస్పిటల్స్ ల లో జరిగిన సంఘటనలపై ఆందోళన వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా కీర్తి సాయి హాస్పిటల్ లో నాలుగు నెలల గర్భిణి మృతి కాని, మెడికవర్ హాస్పిటల్ లో రేంజల్ మండలానికి చెందిన గంగాధర్ అనే వ్యక్తి మృతికి కాని, అయ్యప్ప స్కానింగ్ సెంటర్ లో మహిళల ఫోటోలు, విడియోలు తీసి బ్లాక్మెయిల్ చేసిన విషయం అత్యంత అసభ్యకరమైన విషయంగా చెప్పారు. డాక్టర్ల సమాజంపై పౌర సమాజానికి అత్యంత గౌరవ భావం ఉంటుందన్నారు. కానీ సమాజంలో అన్ని రంగాల్లో కొంత మంది తప్పుడు విధానాలు అనుసరిస్తుంటారని అలాంటి వారికి వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా ప్రభుత్వ హాస్పిటల్స్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర, జిల్లా స్థాయిలో ప్రైవేట్ హాస్పిటల్స్, స్కానింగ్ సెంటర్స్, ల్యాబ్స్, ఎంఆర్ఐ సెంటర్స్ నిర్వాహకుల అధిక బిల్లుల వాసులు ఆరోపణలు వచ్చినప్పుడు ప్రజలు నేరుగా పిర్యాదు చేయడానికి వైద్య, ఆరోగ్య శాఖ ఇతర జిల్లా స్థాయి అధికారులతో మానిటరింగ్ కమిటిలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన లెఫ్ట్ మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ సబ్బని లత, జిల్లా అధ్యక్షురాలు గీతాంజలి, ప్రధాన కార్యదర్శి దండు జ్యోతి, బహుజన లెఫ్ట్ పార్టీ-బిఎల్ పి జిల్లా కమిటి సభ్యులు టి. రాజు, జి. శ్రీమాన్ బహుజన డెమోక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ బిడిఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ లు పాల్గొన్నారు.

## గాజుల కరుణ వైద్య సేవలు మరువలేని సేవలు

టైమ్స్ ఆఫ్ వార్త - మెండోరా



గాజుల కరుణ ప్రభుత్వ వైద్య సేవలో అంచలంచెలుగా ఎదిగి మదర్ తెరిసాగా రామగుండం బెల్లంపల్లి గోదావరిఖని వైద్య రంగాల్లో పేదవారిపట్ల ప్రేమ కరుణ చూపి 40 సంవత్సరములు తమ వైద్యసేవలు అందించి పదవి విరమణ చేసి అనారోగ్యంతో సోమవారం రోజు గచ్చిబౌలిలోని స్పర్శ హాస్పిటల్ నందు మరణించినారు ఈ సంద ర్భంగా అంత్యక్రియలకు మెదక్ డయాసిస్ ఇంచార్జ్ బిషప్ రూబెన్ మార్క్ అంత్యక్రి యలకు మెదక్ కరీంనగర్ చర్చి పాస్టర్లు బంధువులు శ్రేయోభిలాషులు హాజరైనారు.

## ఎక్సైజ్ సోదాలలో ఆల్ర్ఫోజోలం పట్టివేత

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్



ఎక్సైజ్ శాఖ సోదాలలో అక్రమంగా తరలిస్తున్న ఆల్ట్రాజోలంను పట్టుకున్నట్టు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సిఐ పి. స్వప్న తెలిపారు. ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి ఆదేశాలను అనుసరిస్తూ విశ్వాసనీయ సమాచారం మేరకు గాంధారిలో కల్లులో కలిపే మత్తు పదార్థమైన ఆల్ర్ఫోజోలంను అక్రమంగా తరలిస్తున్నట్లు తెలుసుకున్న సమాచారం మేరకు ఎక్సైజ్ బృందాలు సోదాలు నిర్వహించాయన్నారు. ఇందులో భాగంగా దడిగే శేఖర్ గౌడ్, ఆకుల బైర గౌడ్, రాఘవపల్లి ప్రసాద్ గౌడ్ ల వద్ద నుంచి 1.250 కేజీల ఆల్ర్ఫోజోలం పట్టుకున్నామన్నారు. దీంతోపాటు మూడు సెల్ ఫోన్లు, ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. ఈ సోదరులలో ఏ ఈ ఎస్ చంద్రబాను నాయక్, సిఐ స్వప్న, వెంకటేష్, ఎస్సై నరసింహ చారి, సిబ్బంది ఉన్నారు.

## ఉత్తమ సేవ కు ప్రశంశలు

టైమ్స్ ఆఫ్ వార్త - మోతె



కోదాడ మోతె ఉత్తమ సేవ కు ప్రశంశలు అందుకున్నట్లు ఏసిబిలో హెూమ్ వార్డ్ విధులను గత ఐదు సంవత్సరాలుగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన అయిత బోయిన నాగేష్ సేవలను గుర్తించిన ఏసిబి డిజి సివి ఆనంద్ ఐపీ యస్ బుధవారం హైదరాబాద్ లోని ఏ సి బి ప్రధాన కార్యాలయంలో ప్రశంశ పత్రం తో పాటు రెండు వేల రూపాయల రివార్డ్ అందుకున్నట్లు నాగేష్ తెలిపారు.రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న నాగేష్ సేవలను మోతె మండల ప్రజలు మోతె గ్రామ ప్రజలు బంధువులు ప్రశంశలు అందిస్తున్నారు.

## గుర్తింపు పత్రం ఇవ్వకుండా అధికారిక కార్యక్రమాలకు ఆహ్వానం సరికాదు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

సింగరేణి ఆధ్వర్యంలో జూన్ 2న నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ అధికారిక కార్యక్రమాలకు యాజమాన్యం గుర్తింపు పత్రం ఇవ్వకుండానే గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలను ఆహ్వానించడం సరికాదని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సింగరేణిలో గుర్తింపు ఎన్నికలు జరిగి ఐదు నెలలు గడుస్తున్నా గుర్తింపు పత్రం ఇవ్వకుండా ఉండటం సరైన చర్య కాదన్నారు. ఇప్పటివరకు గుర్తింపు పత్రం ఇవ్వకుండా, అనేక అధికారిక కార్యక్రమాలకు సింగరేణి యాజమాన్యం గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలుగా గనుల స్థాయి నుండి సింగరేణి ఉన్నత స్థాయి అధికారిక కార్యక్రమాలకు పిలుస్తుందని, ఇది ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించడమే అని తెలిపారు. ఒకవేళ ఇదే సరైనదిగా సింగరేణి యాజమాన్యం భావిస్తే, సింగరేణి ఎన్నికలు నిర్వహించిన రోజే నుండే గుర్తింపు కాలపరిమితిని పరిగణలోకి తీసుకోవాలని, అలా కాకుండా గుర్తింపు పత్రం ఇచ్చిన నాటి నుండి కాల పరిమితిని లెక్కించడం మానుకోవాలన్నారు. గతంలో గుర్తింపు సంఘం కాలపరిమితి ముగియగానే అన్ని సంఘాలను సమానంగా చూడాలని డిమాండ్ చేసిన సంఘాలే, నేడు దానికి విరుద్ధంగా వ్యవహరించడం సరికాదని తెలిపారు. ఇప్పటికైనా యాజమాన్యం గుర్తింపు పత్రం ఇచ్చేంతవరకు అన్ని సంఘాలను సమానంగా చూడాలని డిమాండ్ చేశారు.

# ఆల్విన్ కాలనీలో అజేయంగా అక్రమ నిర్మాణాలు అడ్డుకునేదేవరు...

- ఆల్విన్ కాలనీలో అక్రమ నిర్మాణాలు అదనపు అంతస్తులు, పెంట్ హౌస్ లు
- ఆల్విన్ కాలనీ అక్రమ నిర్మాణాలకు అడ్డా గా మారి పోయింది..
- చోద్యం చూస్తూ పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు..
- బల్దీయా ఆదాయనికి భారీగా గండి కొడుతున్న వైనం..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




కూకట్ పల్లి సర్కిల్ 24 లో అక్రమ నిర్మాణాలకు అండగా టౌన్ ప్లానింగ్ అధికారులు కొమ్ము కాస్తున్నారు. మరీ ముఖ్యంగా అల్విన్ కాలనీ లో అక్రమ నిర్మాణాలకు చర్యలు శూన్యం. బిల్డర్ లు తమ ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్నారు.తమకు నచ్చినన్ని అదనపు అంతస్తులు, సెల్లార్లు,పెంట్ హౌస్‌లు నిర్మిస్తున్నారు. ఈ ప్రాంతం లో నిబంధనలకు విరుద్ధంగా బల్దీయా ఆదయానికి గండి కొడుతూ, యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. అడ్డుకోవలసిన అధికారులు చోద్యం చూస్తున్నారు, సంబంధ అధికారులు అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలుకుతున్నారని, ఆరోపణలు వేల్లు వెత్తుతున్నాయి. అక్రమ నిర్మాణాల పై కొరడా ఝులిపించాల్సిన సెక్షన్ అధికారులు అక్రమ వసూళ్లకు పాల్పడుతూ, భవన నిర్మాణ దారులకు అడ్డ దారుల్లో అనుమతులు ఇస్తూ, అక్రమ నిర్మాణ దారులకు సహకరిస్తున్న ఆరోపణలు ఉన్నాయి.అక్రమ నిర్మాణాలకు, అక్రమ షెడ్ లకు,జెండా ఊపుతూ ఆడిందే ఆట పాడిందే పాట గా వ్యవహారిస్తు అందిన కాడికి దండు కుంటున్నారు. స్థానికులు ఎన్ని పిర్యాదులు చేసినప్పటికి సంబంధిత అధికారులు దానిని బుట్టదాకలు చేస్తున్నారు. అప్పుడప్పుడు మాత్రం కేవలం పిర్యాదు లను పరిగణలోకి తీసుకున్న సంబంధిత అధికారులు తాత్కాలికంగా తూతు మంత్రం గా నామ మాత్రపు డామేజ్ లు చేస్తూ, పైగా వారికే సహకరిస్తున్నారు. ఇటీవల కాలంలో అల్విన్ కాలనీ లో నిబంధ నలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపడుతూ వాణిజ్య కేంద్రాలుగా మారుస్తున్నారు.ప్రధానంగా జీ ప్లస్ 1,జీ ప్లస్ 2, జీ ప్లస్ 3, జీ ప్లస్ 4, గా అనుమతులు తీసుకొని, అదనపు ఐదు,ఆరు, ఏడు అంతస్తుల తో పాటు సెల్లార్లు, పెంట్ హౌస్ లు నిర్మిస్తున్నా పట్టించుకునే నాథుడే లేకపోవడం శోచనీయం .మరొకవైపు ఎలాంటి అనుమతులు లేకుండా సాగుతున్న అక్రమ నిర్మాణాల పట్ల అధికారులు ఉదాశీనత వైఖరి అవలం బిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. క్రింది స్థాయి సిబ్బంది చేతివాటం 24 సర్కిల్ పరిధిలోని డివిజన్ లలో టౌన్ ప్లానింగ్ విభాగం లో అధికారికంగా విధులు నిర్వహిస్తున్న కొంత మంది తమ జేబులు నింపుకోవడంలో సిద్ధహస్తూలుగా మారుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి.ఏకంగా టౌన్ ప్లానింగ్ అధికారులకే ఎగనామం పెడుతూ పెద్ద మొత్తంలో వసూళ్లకు పాల్పడుతు న్నారని తెలుస్తుంది. అంతస్తూ కు ఇంత, పెంట్ హౌస్ లకు ఇంత, అని లెక్కలు కట్టి అందినకాడికి దండుకుంటున్నారు. ఆయా డివిజన్ల లో అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించే విధంగా వ్యవహారిస్తున్న అధికార సిబ్బంది పై చర్యలు తీసుకోకపోగా వారికే ఇటీవల అదనపు భాద్యతలు ఇస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తుండడం కోసమేరుపు, ఇప్పటికైనా జీహెచ్ఎంసి అధికారులు స్పందించి అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు..

## ఎస్టిపిపిని సందర్శించిన వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ల బృందం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:




జిల్లాలోని జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్(ఎస్టిపిపి)ని బుధవారం ఏరియా వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ల బృందం సందర్శించడం జరిగిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్ లు బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గుర్తింపు కార్మిక సంఘం నామినేట్ చేసిన వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లకు మే 20 నుండి 30 వరకు వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ ఓరియంటేషన్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా జైపూర్ ఎస్టిపిపి ఏరియాలోని మైనింగ్, ఎలక్ట్రికల్, మెకానికల్ వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ల బృందం సందర్శించడం జరిగిందన్నారు.

## సిఐఎల్, బిహెచ్ఇఎల్‌ల కొత్త అనుబంధ సంస్థ బిసిజిసిఎల్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

కోల్ ఇండియా లిమిటెడ్ (సిఐఎల్) బొగ్గు నుండి రసాయనాల వ్యాపారాన్ని నిర్వహించేందుకు భారత్ హెవీ ఎలక్ట్రానికల్స్ లిమిటెడ్ (బిహెచ్ఇఎల్) తో కలిసి భారత్ గ్యాసిఫికేషన్ అండ్ కెమికల్స్ లిమిటెడ్(బిసిజిసిఎల్) ఏర్పాటు చేస్తున్నట్లు కోలిండయా యాజమాన్యం ప్రకటించింది. ఈ కొత్త యూనిట్లో సిఐఎల్ కు 51 శాతం మెజార్టీ వాటా ఉండగా, మిగిలిన 49 శాతం వాటా బిహెచ్ఎల్ కి ఉందని సిఐఎల్, బిఎస్ఈ కి దాఖలు చేసిన ఫైలింగ్ లో తెలిపింది. కోలిండియా యాజమాన్యం గత ఫిబ్రవరిలో బొగ్గు నుండి రసాయనాల వ్యాపారాన్ని ప్రారంభించేందుకు బీహెచ్ఈఎల్ తో కలిసి జాయింట్ వెంచర్ ఒప్పందం కుదుర్చుకుంది. ఈ రెండు కంపెనీల మధ్య జాయింట్ వెంచర్ ఏర్పాటుకు నీతి అయోగ్, డిపార్ట్మెంట్ ఆఫ్ ఇన్వెస్ట్మెంట్ అండ్ పబ్లిక్ అసెట్ మేనేజ్మెంట్(డిఐపిఏఎం) నుండి సైతం అనుమతి లభించింది. బొగ్గు రసాయనాల వ్యాపారం కోసం అమ్మోనియా నైట్రిక్ యాసిడ్ లను ఇంటర్మీడియట్ ఉత్పత్తులుగా, అమ్మోనియం నైట్రేట్ ను తుది ఉత్పత్తిగా ఉత్పత్తి చేయడానికి బిసిజిసిఎల్ ఏర్పాటైంది. ఈస్టర్న్ కోల్ ఫీల్డ్స్ లిమిటెడ్(ఈసిఎల్) బుర్ద్వాన్ జిల్లాలోని సోన్ పూర్ బజారీ ప్రాంతంలో సుమారు 10 వేల కోట్ల రూపాయలతో కోల్ టు సింథటిక్ సహజవాయువు ప్రాజెక్టును సైతం ఏర్పాటు చేసేందుకు కోల్ ఇండియా లిమిటెడ్, గెయిల్ కంపెనీతో అవగాహన ఒప్పందం(ఎంఓయు) పై సైతం సంతకం చేసింది.

# అయ్యప్ప స్కానింగ్ సెంటర్‌ను వెంటనే సీజ్ చేయాలి

**దేవుడులాంటి వైద్యులపై నమ్మకం పోయి కాపాడే వాడే కామం పేరుతో వేధిస్తుంటే సమాజం ఎటు పోవాలి..?**

**కీచక ఆపరేటర్ ప్రశాంత్ ను వెంటనే అరెస్టు చేయాలి**

**అధికారులు కమిటీల పేర్లతో కాలయాపన చేయొద్దు**

**సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




స్కానింగ్ పేరుతో మహిళల అశ్లీల దృశ్యాలను చిత్రీకరిస్తున్న ఆపరేటర్ ప్రశాంత్ ను వెంటనే అరెస్టు చేయడంతో పాటు అయ్యప్ప స్కానింగ్ సెంటర్ ను సీజ్ చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లాలో సీఐటీయూ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశాన్ని నిర్దేశించి నూర్జహాన్ మాట్లాడుతూ స్కానింగ్ పేర్లతో నడుపుతున్న అయ్యప్ప స్కానింగ్ సెంటర్ ను వెంటనే సీజ్ చేయాలని, మహిళలు రోగం వచ్చి స్కానింగ్ కోసం పోతే కీచకుడు ఆపరేటర్ ప్రశాంత్ కామంతో రహస్యంగా కెమెరాలను బిగించి అశ్లీల దృశ్యాలను చిత్రీకరించి, ఫోన్ నెంబర్లను తీసుకొని మహిళల్ని బ్లాక్ మెయిల్ చేయడం ప్రారంభించాడని ఆరోపించారు. ఈ కీచకుడిని వెంటనే అరెస్టు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. మహిళలపై రోజురోజుకు హత్యలు, హత్యాచారాలు లైంగిక వేధింపులు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రోగమొచ్చి వైద్యుని దగ్గరికి వెళ్తే వైద్యం వద్ద కూడా రక్షణ లేకుండా పోతున్న దుస్థితి నెలకొనడం బాధాకరమన్నారు. మొన్న కామారెడ్డి డిఎంహెచ్ఓ ఓ మహిళ పై లైంగిక వేధింపుల కేసులో ఆయనను అరెస్టు తో పాటు ఉద్యోగం నుంచి భర్త రఫ్ చేయాలని డిమాండ్ చేశారు. మనుషుల రూపంలో ఉన్న మృగాలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో స్పందించిన అధికారులు కమిటీల పేర్లతో కాలయాపన చేయొద్దని, వెంటనే కఠినంగా శిక్షించాలని, అయ్యప్ప స్కానింగ్ సెంటర్ ను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న స్కానింగ్ సెంటర్ లను నిజామాబాద్ జిల్లా కలెక్టర్ పర్యవేక్షణ చేసి పర్మిషన్ లేని స్కానింగ్ సెంటర్లను సీజ్ చేయాలని, బయటకొచ్చింది ఒకే ఒక స్కానింగ్ సెంటర్ అయినప్పటికీ ఇలాంటివి ఇంకా ఉన్నాయని చెప్పారు. స్కానింగ్ సెంటర్లను సందర్శించి వారిపై కూడ కఠినంగా యాక్షన్ తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. లేని పక్షంలో పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు శంకర్ గౌడ్, సిఐటియు నాయకులు మీనా తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న రాధికకు అపన్న హస్తం అందించిన ఆకాంక్ష ఫౌండేషన్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

జగద్గిరిగుట్ట లోని రాజీవ్ గృహకల్ప లో నివసిస్తున్న రేణుక కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధ పడుతున్న విషయం తెలుసుకున్న ఆకాంక్ష ఫౌండేషన్ అధ్యక్షులు సిహెచ్ వి రామారావు వారు నివసిస్తున్న గృహానికి వెళ్లి ఆపన్న హస్తం అందించారు. వారికి కావలసిన మెడికల్ కిట్టు, బియ్యం, నిత్యవసర వస్తువులు, పండ్లు అందించారు. వారికి మనో ధైర్యం కలుగా చేసి, భవిష్యత్తులో అండగా ఉంటమని తెలిపారు. సహాయం అందించిన ఆకాంక్ష ఫౌండేషన్ కి బాధితురాలు రేణుక, వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఆకాంక్ష ఫౌండేషన్ సభ్యులు నవీన్ రామోజీ, అనిల్, సీనియర్ జర్నలిస్టులు ఎర్ర యాకయ్య, చంద్ర , తదితరులు పాల్గొన్నారు.



TIMES OF VARTHA (29-05-24)_times of varha main (13-2).qxd 5/30/2024 5:59 AM Page 6



# కన్వేయన్స్ డ్రైవర్లకు వెంటనే సిఎంపిఎఫ్ అమలు చేయాలి

**కన్వేయన్స్ డ్రైవర్ల నూతన కమిటీ ఎన్నిక**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు కోల్ మైన్స్ చట్టం ప్రకారం సిఎంపిఎఫ్ అమలు చేయాల్సి ఉండగా అధికారుల నిర్లక్ష్యంతో కార్మికులకు సిఎంపిఎఫ్ అమలు చేయడం లేదని కన్వేయన్స్ డ్రైవర్లకు వెంటనే సిఎంపిఎఫ్ అమలు చేయాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం యూనియన్ నాయకుడు కే తిరుపతి అధ్యక్షతన ఏరియా కన్వేయన్స్ డ్రైవర్ల సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్సికేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అనేక సంవత్సరాలు నుండి కన్వేయన్స్ డ్రైవర్లు గా విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు నేటికీ సిఎంపిఎఫ్ మినహాయింపు చేయకుండా, సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. వాహన యజమానులకు అనుకూలంగా అధికారులు వ్యవహరించడంతో సిఎంపిఎఫ్ అమలు కాకపోవడంతో కన్వేయన్స్ డ్రైవర్లు ఆర్థికంగా నష్టపోతున్నారని తెలిపారు. అధికారుల నిర్లక్ష్యం మూలంగానే కాంట్రాక్ట్ కార్మికులకు సీఎంపిఎఫ్ అమలు చేయడం లేదని, దీనిపై యూనియన్ స్థాయిలో ఆందోళనలు నిర్వహించామని గుర్తు చేశారు. ఆందోళనతో స్పందించిన యాజమాన్యం సిఎంపిఎఫ్ కమిషనర్ తో సమావేశమై, కార్మికులకు సిఎంపిఎఫ్ అమలు చేయడానికి సానుకూల స్పందించినప్పటికీ, ఆచరణలో మాత్రం అది నేటికి అమలుకు నోచుకోలేదని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, కన్వేయన్స్ డ్రైవర్లందరికి సిఎంపిఎఫ్ వర్తించేలా చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా గత పది నెలలుగా వాహన యజమానుల నుండి మినహాయింపు చేస్తున్న సిఎంపిఎఫ్ డబ్బులు కార్మికుల ఖాతాలోనే జమ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఏరియా కన్వేయన్స్ డ్రైవర్ల నూతన కమిటీని 23 మందితో ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. కన్వేయన్స్ డ్రైవర్ల నూతన కమిటీ గౌరవ అధ్యక్షుడిగా దూలం శ్రీనివాస్, అధ్యక్షులుగా కే తిరుపతి, కార్యదర్శిగా యు రవి, ఉపాధ్యక్షులుగా వై శ్రీనివాస్, ఎండి చాంద్ పాషా, ఈ అజయ్, సహాయ కార్యదర్శులుగా ఏ శ్రీనివాస్, జి ప్రతాప్, కోశాధికారిగా సిహెచ్ ఓదేలు, ప్రచార కార్యదర్శిగా జి అశోక్, కమిటీ సభ్యులుగా టి సురేష్, ఈ రమేష్, పి కార్తీక్, చిలుముల రాజ్ కుమార్, టి రాజేష్, ఓ కుమార్, ఎస్డి మున్నా, ఎం భాస్కర్, వెంకటేష్, కే శ్రీకాంత్, యు శ్రీనివాస్, టీ వెంకటేష్ లను నియమించడం జరిగిందని తెలిపారు.

# కన్నుల పండుగగా కులగురువు బీరయ్య కామరాతిల నాగవెల్లి

టైమ్స్ ఆఫ్ వార్త , మంచిర్యాల జిల్లా ప్రతినిధి:



జిల్లాలోని సీతారాంపల్లి గ్రామంలో కుల గురువు అయ్యల్ల బీరయ్య, కామరాతి ల నాగవెల్లి కార్యక్రమాన్ని శీర్షా, ఒగ్గు, బీర్ణ పూజారులు సుమారు 1000 మంది భక్తుల ఆధ్వర్యంలో కుల పెద్ద, కమిటీ సభ్యుల సహకారంతో బుధవారం కన్నుల పండుగగా నిర్వహించారు. మంగళవారం బీరయ్య దేవునికి మొక్కుకున్న కులస్తులు పురుషులు గుర్రంపై ఉన్న భీరయ్య విగ్రహాన్ని, గొల్ల, కురుమ మహిళలు బోనాలతో బయలుదేరగా, బీర్న కళాకారులు ఒంటినిండా గంధం పూసుకుని, గజ్జలు కట్టి, కులాచారం ప్రకారము డోలు, తాళాలతో విన్యాసం చేసుకుంటూ, బీరయ్య గుడికి ఘనంగా తీసుకురాగ, భక్తి శ్రద్ధలతో భక్తులు మొక్కలు చెల్లించడం జరిగింది. బుధవారం నాగవెల్లి పట్నం వేసి, కుల సాంప్రదాయం ప్రకారము జరగాల్సిన తంతును పూర్తి చేసుకుంటూ, అత్యంత భక్తి ప్రపత్తులతో కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని చూడడానికి ఇప్పటివరకు ఎన్నడూ లేనంతగా దాదాపు రెండు వెయ్యిల వరకు భక్తులు రావడంతో కుల పెద్ద సౌడ మల్లేష్ తో పాటు కమిటీ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. నాగవెల్లి కార్యక్రమానికి బీర్న పూజారులు అక్క మహంకాళి వేశధారణతో పాటు బీరయ్య, కామరాతి, బోయడు, భోగన్న వేషధారణలతో ఒగ్గు కథ చెబుతూ, వచ్చిన భక్తులందరినీ కనువిందు చేయడం విశేషం. కుల గురువు బీరయ్య వేషధారణలో ఉన్న భీర్న కళాకారుడు అలిగి చెట్టు ఎక్కడం, బ్రతిమిలాడి అక్క మహంకాళి తీసుకురావడం, కామరాతి ని వారి కులాచారం ప్రకారం గొంగడిలో ముల్లె కట్టడం, అందరూ కలిసి ఎత్తుకుని రావడం వంటి తతంగాలతో పాటు గొర్రె కాళ్లు కడగడం, అగ్ని గుండాల ప్రవేశం వంటి అనాదిగా వస్తున్న ఆచారాన్ని కొనసాగిస్తూ, పలు కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమానికి స్థానిక సిసిసి ఎస్ఐ, పలువురు ప్రముఖులు,పెద్ద ఎత్తున భక్తులు హాజరు కావడం పట్ల కుల పెద్దతోపాటు కమిటీ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన పలువురు భక్తులకు స్థానిక ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ గారు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మొక్కులు చెల్లించుకున్న బోనాలను, మళ్ళీ డోలు తాళాలతో ఇండ్ల వద్దకు తీసుకొని వచ్చిన అనంతరం అనాదిగా వస్తున్న ఆచారం ప్రకారం అక్క మహంకాళి, కామరాతులు కలిసి చల్లలు అమ్మే కార్యక్రమాన్ని నిర్వహించారు. బీరయ్య కామరాజుల కళ్యాణ వారోత్సవాల్లో అన్ని ఘట్టాలు ఎలాంటి గొడవలు లేకుండా సామరస్యంగా జరపడం పట్ల కులమంతా ఆనందం వ్యక్తం చేశారు. గురువారం దేవుని ఎట్టి ముళ్ళలు మోయనున్నారు.

# ఒగ్గు కళాకారుడు వెంకటేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



ఇటీవల జగిత్యాల జిల్లా చెందోలి గ్రామంలో నిర్వహించిన బీరయ్య దేవుని పెద్ద పండుగ సందర్భంగా బావిలో లింగాలు తీసే కార్యక్రమంలో నార్లపూర్ గ్రామ నివాసి, ఒగ్గు కళాకారుడు నిట్టూ వెంకటేష్ ప్రమాదవశాత్తు నీటిలో మునిగి, మరణించగా, వెంకటేష్ కుటుంబానికి కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు గుంట శ్రీశైలం ఆధ్వర్యంలో చెందోలి కురుమ కులస్తులు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని నార్లాపూర్ గ్రామంలో బుధవారం వెంకటేష్ దశదినకర్మ కార్యక్రమంలో చెందోలి గ్రామస్తులు అందరు కలిసి జమ చేసిన లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని గ్రామ కుల పెద్దలు దామరకొండ రాయమల్లు , చిర్రం గోవర్ధన్, ఎత్తిని సత్తయ్య లతో కలిసి సంఘం జిల్లా అధ్యక్షుడు గుంట శ్రీశైలం చేతుల మీదుగా వెంకటేష్ తండ్రి రాజయ్యకు అందించారు. వెంకటేష్ దశ దిన కార్యక్రమానికి వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో కుల బాంధవులు, కులస్తులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వెంకటేష్ కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి ఆదుకుంటామని, హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చెందోలి కురుమ కుల పెద్ద దామరకొండ రాయమల్లు, చిర్రం గోవర్ధన్, ఎత్తిన సత్తయ్య, ఎత్తిన చిన్నయ్య, నార్లాపూర్ కులస్తులు గుంట కొమురయ్య, బండి శంకర్, కోరె సాగర్, వివిధ గ్రామాల కుల పెద్దలు కొమ్ము సమ్మయ్య, అరె కుమార్, ఉమ్మెళ్ల రాజయ్య, అరె ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

**ఆకలి- రాహిత ప్రచారం సాధన దిశగా**

# మల్ బార్ గోల్డ్ సంస్థ చేపట్టిన ఆహార ప్యాకెట్ల పంపిణీ..అభినందనీయం..

**మల్ బార్ గోల్డెన్ డైమండ్ సంస్థ వారికి ప్రత్యేక ధన్యవాదాలు...**

**రోజా దేవి రంగారావు**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




వివేకానంద నగర్ డివిజన్ ఏ.ఎస్ రాజు నగర్ కాలనీ మెయిన్ రోడ్ లో మలబార్ గోల్డ్, డెట్కమండ్స్ కూకట్పల్లి బ్రాంచ్ లో జరిగిన వరల్డ్ హంగర్ డే కార్యక్రమానికి మలబార్ గోల్డ్ కూకట్పల్లి స్టోర్ హెడ్ కె.ఎస్.శ్రీనివాస్ తో కలిసి ముఖ్యఅతిథితులుగా పాల్గొన్న , కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రోజా దేవి రంగారావు మాట్లాడుతూ... కూకట్పల్లి మలబార్ గోల్డెన్ డైమండ్స్ కూకట్పల్లి స్టోర్ లో నిర్వహించిన వరల్డ్ హంగర్ డే కార్యక్రమం లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.'ఆకలి- రాహిత ప్రచారం' సాధన దిశగా మలబార్ గోల్డ్ సంస్థ చేపట్టిన ఆహార ప్యాకెట్ల పంపిణీ 31,000 వేయి నుండి 51000 వేయి వరుకు పెంచి ఆహార ప్యాకెట్లను పంపిణీ చేయడం చాలా సంతోషకరమని, మన చుట్టూ చాలా మంది వ్యక్తులు ఆకలితో అలమటిస్తున్నారని, వారికి రోజు ఒక్క పూట భోజనం అందించి ఆకలి తీరుస్తున్న గోల్డెన్ డైమండ్ సంస్థ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ రావు నగర్ కాలనీ సభ్యులు రాజు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



బుధవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మహాబాబాబాద్ మండలంలోని అమ్మ ఆదర్శ పాఠశాలైన వీరారం తండా, గుండ్లబండా తండా, శ్రీరామ్ తండా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను క్షేత్ర స్థాయిలో ఆకస్మికంగా సందర్శించారు. అమ్మా ఆదర్శ కమిటీల ద్వారా ఎంపిక అయిన ఆదర్శ పాఠశాలల అభివృద్ధి పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. పనులు నాణ్యతతో నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ట్రైబల్ వెల్ఫేర్ ఏఈ ప్రశాంత్ మున్సిపల్ ఏఈ సురేష్ లు ఉన్నారు.



# ఇటుకబట్టీలలో మగ్గుతున్న బాల్యం

**కన్నెత్తి చూడని సంబంధిత అధికారులు**

టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్



మాక్లూర్ మండల పరిధి ఇటుక బట్టీలలో,బాలబాలికల బాల్యం మగ్గుతున్నా సంబందిత అధికారులు పట్టించికోవడంలేదు. ఇటుక బట్టీలలో పనిచేసి కార్మికులు బీద కుటుంబాలు కావడముతో, ఉండానికి ఇల్లు లేక, పూటగడవాటానికి ఇటుకబట్టీలలో పని కుదుర్చుకొని, ఇటుకబట్టీల వద్ద ప్లాస్టిక్ కవర్లు వేసికొని, ఒక్కపోతతో శతమాతమౌతు, తమ సంతానము బతుకుబండి లాగుచున్నారు. ఇటుకబట్టీల నిర్వకులు ఇదే అదునుగా తీసుకొని, కార్మికుల పిల్లలను ఇటుకలు తయారు చేసే పనిలో పెట్టుకుంటున్నారు. దీనితో చదువుకునే వయస్సులో బాలకార్మికులుగ చేరడముతో, బాల్యజీవితం మగ్గిపోతున్నది. ఇప్పడికైన అటు విద్యాశాఖ, కార్మికశాఖ అధికారులు స్పందించి, బాలకార్మికుల బాల్యం బుగ్గిపాలు కాకుండా కాపాడి, ఇటుక బట్టి నిర్వకులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుచున్నారు.



# గని వరకు వీధి దీపాలు ఏర్పాటు చేయాలి

**కార్మికులకు సరిపడేలా నీటి పంపులు ఏర్పాటు చేయాలి**

**గని కార్మికుల సమస్యలు పరిష్కరించాలి**

**సిఐటియు ఆధ్వర్యంలో గని మేనేజర్ కు వినతిపత్రం**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:



సింగరేణి ఏరియాలోని కాసీపేట 2 గనిలో విధులు నిర్వహించే కార్మికుల సౌకర్యార్థం దేవాపూర్ ఎక్స్ రోడ్ నుండి గని వరకు వీధి దీపాలు ఏర్పాటు చేయించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి డిమాండ్ చేశారు. ఈ మేరకు వీధి దీపాల ఏర్పాటుతో పాటు పలు సమస్యలపై యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం గని మేనేజర్ లక్ష్మీనారాయణ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం యూనియన్ బ్రాంచ్ అధ్యక్షుడు వెంకటస్వామి మాట్లాడుతూ,గని కి వచ్చే రహదారిపై వీధి దీపాలు లేకపోవడంతో రాత్రిపూట విధులకు హాజరయ్యే కార్మికులు చీకట్లో తీవ్ర ఇబ్బందులకు పడుతున్నారని తెలిపారు. అదే విధంగా గనిపై కార్మికులు కాళ్లు, చేతులు శుభ్రం చేసుకునేందుకు సరిపడేలా నీటి పంపులు లేవని, వెంటనే పెరుగుతున్న కార్మికులకు సౌకర్యంగా గనిపై నీటి సౌకర్యం కల్పించాలన్నారు. అదేవిధంగా గని క్యాంటీన్లో గతంలో మాదిరి మిఠాయి తయారు చేయించాలని కోరారు. గని మ్యాన్ వే నుండి పని స్థలాల వరకు పూర్తిస్థాయిలో మెట్లు కానీ లాడర్లు కానీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గనిలో పెరుగుతున్న కార్మికుల సంఖ్యకు అనుకూలంగా రెస్ట్ హాలును విస్తరించాలని, అదేవిధంగా కార్మికుల సంఖ్యకు అనుకూలంగా, కార్మికులకు అందుబాటులో బైక్ పార్కింగ్ షెడ్ ను నిర్మించాలని, అంతవరకూ గని మ్యాన్ వే సమీపంలో తాత్కాలిక బైక్ షెడ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పని స్థలాల సమీపంలోనే కోల్ కటింగ్, సపోర్టింగ్ మెటీరియల్ అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ ఆర్గనైజర్ బేతి భరత్, గని అసిస్టెంట్ పిట్ కార్యదర్శి ధనశెట్టి సురేష్, పిట్ కమిటీ సభ్యులు కనకం రమేష్, రాజ్ కుమార్, గుంటి విద్యాసాగర్, పంబాల హనుమంతు, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఇవ్వమంటే ఇవ్వకుండా ప్రైవేట్ యూనివర్సిటీకి ఎలా ఇస్తారు.

**సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్.**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

గాజులరామరం డివిజన్ సర్వే నెంబర్ 354 లో ఇతర సర్వే నంబర్లలో ఉన్న ఎకరాల భూమిని కే ఎల్ యూనివర్సిటీ కి కేటాయిస్తున్నారని పత్రికల్లో రావడం చూసి నేడు సీపీఐ ఆధ్వర్యంలో మండల రెవెన్యూ కార్యాలయంలో స్థానిక ఎమ్ఆర్ఓ లేకపోవడంతో ఇన్వార్డులో వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర నాయకులు ఏసురత్నం, నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ లు మాట్లాడుతూ పేద ప్రజలు ఇండ్లు లేని వారికి 60 గజాల స్థలం ఇవ్వమంటే ప్రజల ను అరెస్టు చేయించే అధికారులు,కోట్లాది రూపాయల వ్యాపారం చేసే వారికి స్థలం కేటాయించడం దుర్మార్గమని అలాంటి నిర్ణయం తీసుకుంటే వెంటనే ఉపసంహరించుకోవాలని వినతి పత్రంలో తెలియచేసారు.ఒకవేళ అధికారులకు, ప్రభుత్వానికి,కబ్జాదారులకు డబ్బులు కావా లంటే ఇండ్లు లేనివారి దగ్గర వసూలు చేసి ఇస్తామని 60 గజాల స్థలం కేటాయించాలని కోరారు. లేనిపక్షంలో మరోసారి భూపోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు హరినాథ్ రావ్, శ్రీనివాస్, రాములు, ప్రభాకర్ పాల్గొన్నారు..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
30-05-2023


## బాపట్ల మండలం నాగరాజు కాలువ వద్ద నలుగురు యువకులు గల్లంతు

**హైదరాబాద్ లోని జగద్గిరిగుట్ట వాసులుగా గుర్తింపు**

**విషయం తెలిసిన పోలీసులు ఘటన స్థలానికి వచ్చి**

**పడవ సహాయంతో నాగరాజు కాలవ వెంబడి గాలిస్తున్నారు**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

హైదరాబాద్ జగద్గిరి గుట్ట కి చెందినటువంటి(1) దరబడి సునీల్ కుమార్ తండ్రి డేవిడ్ రాజు అతని కుమారుడు (2)దరబడి అనుప్ రాజు 13 సంవత్సరాలు ఏడవ తరగతి అతని బంధువులు (3)వడ్లకొండ కిరణ్ తండ్రి ఏలేష్ గౌడ్ (4) బండానందు తండ్రి దేవదాసు వాళ్ళ కుటుంబ సభ్యులు మొత్తం 12 మంది బాపట్ల రూరల్ మండలంలోని కె.బి పాలెం అడ్డరోడ్డు కు దగ్గరలో ఉన్న నల్లమాడ డ్రెయిన్ నాగరాజు కాలువ లో నీరు పారుతుండగా గమనించి వాళ్ళ కారును రోడ్డు పక్కన ఆపుకొని నీళ్లలో మునిగే నిమిత్తం ముందుగా వారిలో శ్రీనాథ్ కిరణ్ లు దిగినట్లు అనంతరం అనూప్ రాజ్ సన్నీ దిగినట్లు అదే సమయంలో సముద్రం పోటు ప్రభావం వల్ల ఒక్కసారిగా నీరు రాగా ఆ వేగానికి నీళ్లలో ఈదుతున్న సన్నీ మిగిలిన వారు కొట్టుకు పోతుండడం తో ధరబడి సునీల్ కాపాడేందుకు దిగినట్లు ప్రవాహ వేగానికి సన్నీ, సునీల్,కిరణ్ ,నందు లు కొట్టుకొని పోగా శ్రీనాథ్ ఒక్కడే తప్పించుకొని ఒడ్డుకు వచ్చాడు తర్వాత గజ ఈతగాళ్లు సహాయం తో పోలీసు వారి గాలింపు లో మధ్యాహ్నం సుమారు రెండు గంటల సమయంలో సునీల్, సన్నీల మృతదేహాలు దొరకగా కిరణ్ నందుల మృతదేహాలు ఇంకా ఆచూకీ లభించలేదు వీరందరూ తేదీ 26 .5. 2024 ఆదివారం నాడు మొత్తం 12 మంది వ్యక్తులు హైదరాబాదు నుంచి ఓమ్ని కారులో పొన్నూరు మండలం లోని వడ్డీముక్కల గ్రామం లో ఉన్న వారి బంధువు మేరీ కుమారి అను ఆమె వాళ్ళ ఇంటికి వచ్చి 28. 5 .24 రాత్రి 11 గంటల వరకు అక్కడే ఉండి అనంతరం పొన్నూరు మండలం మునిపల్లి గ్రామంలో ఉన్న వాళ్ళ బంధువైనటువంటి రత్నకుమారి ఇంటికి వచ్చి రాత్రికి అక్కడే ఉండి 29.05.24 ఉదయం సుమారు 10 గంటల సమయంలో వీళ్ళ మరో బంధువైనటువంటి వీరన్నపాలెం గ్రామంలో ఉన్న హేమలత వాళ్ళ ఇంటికి వచ్చే క్రమంలో నాగరాజు కాలువ దగ్గరకు వచ్చినట్లు అక్కడ కాసేపు నీటిలో గడిపే నిమిత్తం దిగగా ప్రవాహ దాటికి కొట్టుకుపోయినట్లు లభించిన సమాచారం మేరకు తెలియ వచ్చింది పూర్తి వివరాలు తదుపరి దర్యాప్తులో తెలియ రావలసి ఉన్నది.

## బిక్కనూర్ విద్యార్థులకు పథకాల వంట

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



జిల్లాస్థాయి అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పరుగు పందెం పోటీలలో బి క్కునూరు చెందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయిలో విజేతలుగా నిలి చారు. మానుశ్రీ, నిరీక్షణ, రామ్ చరణ్, ధనుష్, భరత్ రాజులు సిల్వర్ మెడల్స్ సాధిం చారు. దీంతో పలువురు ప్రముఖులు ప్రత్యేకంగా అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.

## విత్తనాల కోసం బారులు తీరిన రైతులు

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్




రైతులు సహకార సంఘం వద్ద బారులు తీరారు. విత్తనాల కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నారు. భిక్కనూర్ మండలంలోని అంతంపల్లి సహకార సంఘం వద్ద రైతులు రాయతి విత్తనాల కోసం బారు లు తీరారు. జీలుగు, జనుము విత్తనాలను ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తుంది. ఈ సందర్భంగా సహకార సంఘానికి విత్తనాల కోసం రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

## సిద్ధ రామేశ్వర ఆలయంలో ఆడిటింగ్

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



దక్షిణ కాశిగా పేరుపొందిన సిద్ధ రామేశ్వర స్వామి ఆలయంలో దేవాదాయ శాఖ అధికారులు ఆడిటింగ్ నిర్వహించారు. 2023-20 24 సంవత్సరానికి సంబంధించిన లావాదేవులపై ఆడిటింగ్ శేష్ కుమార్ ఆధ్వర్యంలో ఆడిటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆలయ ఇబ్బందికి పలు సూచనలు, సలహాలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి శ్రీధర్, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్ సిబ్బంది ఉన్నారు.

# రాష్ట్రంలో ప్రభుత్వం ఉన్నట్టా..? లేనట్టా..?

**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



రాష్ట్రంలో ప్రభుత్వం ఉన్నట్టా..? లేనట్టా..? అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ప్రశ్నించారు. విత్తనాల కోసం రైతులకు ఏమిటీ వెతలు..? అని నిలదీశారు. విత్తనాల కోసం రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, బాధలపై కెటిఆర్ ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయ పరిస్థితులను పర్యవేక్షించాలని వ్యవసాయ మంత్రి ఎక్కడ..? ముందుచూపు లేని ముఖ్యమంత్రి జాడేది..? అని ప్రశ్నించారు. నిన్న.. ధాన్యం అమ్ముకుందామంటే కొనేటోడు లేడు..నేడు.. విత్తనాలు కొందామంటే అమ్మేటోడు లేడు..!! పాలన పూర్తిగా పడకేసిందని చెప్పడానికి.. ఇంతకన్నా నిదర్శనం ఇంకేం కావాలని కెటిఆర్ పేర్కొన్నారు.సాగునీళ్లు ఇవ్వడం చేతకాక పంటలు ఎండ గొట్టారు.. ఇప్పుడు విత్తనాలు అందించే విజన్ కూడా లేదా..? అని నిలదీశారు. తెల్లవారుజామున 4 గంటలకు లైన్‌లో నిలబడితే.. సాయంత్రం 4 గంటల వరకూ విత్తనాలు ఇవ్వ లేరా..? అని ప్రశ్నించారు. గత పదేళ్లపాటు.. 10 నిమిషా ల్లో అందిన విత్తనాలు.. ఇప్పుడు 10 గంటల పాటు పడిగాపులు పడినా అందించలేరా..? అని నిలదీశారు. రంగారెడ్డి నుంచి కామారెడ్డి దాకా రైతులకు ఏమిటీ కష్టాలు..ఇంకెన్నిరోజులు ఈ కన్నీళ్లు అని ఆవేదన వ్యక్తం చేశారు. దేశం కడుపునింపే స్థాయికి ఎదిగిన తెలంగాణ.. అన్నదాతకే తిండితిప్పలు లేకుండా చేస్తారా..?బిఆర్ఎస్ పాలనలో పండుగలా సాగిన వ్యవసాయాన్ని అధికారంలోకి వచ్చిన 6 నెలల్లోనే ఆగం చేస్తారా..అంటూ మండిపడ్డారు. ఇప్పటికైనా సరిపడా విత్తనాల స్టాక్ తెప్పించండి.. బ్లాక్ మార్కెట్‌కు తరలించకుండా కళ్లెం వేయండి అని పేర్కొన్నారు. కాంగ్రెస్ వచ్చింది.. కాటగలిసినం అంటున్న.. అన్న దాతలను ఇంకా అరిగోస పెట్టకండి లేకపోతే.. కాంగ్రెస్ ప్రభుత్వం చవిచూడక తప్పదు..!! అని కెటిఆర్ హెచ్చరించారు.

## విహార యాత్రలో విషాదం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



హైదరాబాద్ నుండి బాపట్లకు సెలవుల్లో విహార యాత్రకి వెళ్లిన నలుగురు స్నానం కోసం కాలువలో దిగి గల్లంతు అయ్యారు. వారి లో తండ్రి, కొ డుకు ఇద్దరు మృతి చెందగా మరో ఇద్దరి కో సం నీటిలో బాపట్ల పోలీసులు గాలింపు చేపడుతున్నట్లు బాపట్ల పోలీసులు తెలిపారు. మృతి చెందిన వారిలో కుత్బుల్లాపూర్ జగద్గిరిగుట్టకు చెందిన మెడికల్ రిప్రెసెంటేటివ్‌గా పనిచేస్తున్న సునీల్ కుమార్ (35), అనూప్ రాజ్ (13) ఏడవ తరగతి తండ్రీకొడుకులు. ఇటీవల వీరు ఈసిఐఎల్‌కు చెందిన మరో ఇద్దరిరు కిరణ్ కుమార్ (30), జగద్గిరిగుట్టకు చెందిన బండ నందు (35) కుటుంబాలతో కలిసి వారి సొంత ఊరుకు వెళ్లారు. అక్కడ సరదాగా ఈత కోసం బాపట్లలో సూర్య లంకలో స్నానం కోసం వెళ్లారు. అక్కడ ప్రమాదవా శాత్తు వీరు నలుగురు నీటిలో గల్లంతయ్యారు. కొంతసేపటి తరువాత విషయం గమనించిన స్థానికులు వారిని పోలీసుల సహాయంతో వెలికి తీసే ప్రయత్నం చేయగా తండ్రి సునీల్, కుమారుడు అనూప్ మృతదేహాలను వెలికి తీశారు. మిగతా ఇద్దరి కోసం నీటిలో గాలింపు చేపడుతున్నట్లు వారి బంధువులు తెలిపారు. నీటిలో నగర వాసులు గల్లంతు అయ్యారనే విషయం తెలుసుకున్న జగద్గిరిగుట్ట స్థానికులు ఫోన్‌లో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ ఘటనతో జగద్గిరిగుట్టలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## 100% పన్నులు వసూలు చేయాలి



టైమ్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బిక్కనూర్ పట్టణంలో 100% పన్నులు వసూలు చేయాలని జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాసరావు ఆదేశించారు. బుధవారం పట్టణ గ్రామ సచివాలయాన్ని ఆయన తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. పన్నుల వసులు పట్ల సిబ్బంది నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఆయన వెంట మండల అభివృద్ధి అధికారి ప్రవీణ్ కుమార్, సచివాలయ కార్యదర్శి మహేష్ గౌడ్ ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బిక్కనూర్ మండల పరిధిలోని 44 జాతీయ రహదారిపై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. మృతుడు రాష్ట్రంలోని జైలు తాలూకా నాగూర్ జిల్లాలోని సి లన్ వాడ గ్రామానికి చెందిన భాకరు రేఖ రామ్ ,(54) వయస్సు ఐదు సంవత్సరాలు గా 44వ జాతీయ రహదారి పైన ఉన్న రామ్ దేవ్ బాబా దాబాలో వంట మాస్టర్ గా పనిచేస్తున్నాడు. కాలాకృతులు తీర్చుకోవడానికి ఈరోజు దాబా ముందు నుంచి రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో మెడ భాగం మొదలుకొని తలకాయ మొత్తం నుజ్జు నుజ్జు అయింది. ఈ మేరకు దాబా సిబ్బంది స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. మృతుని సోదరుడు ఫిర్యాదు మేరకు ఎస్సై సాయికుమార్ నేతృత్వంలోని పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించారు.

## ధూంధాంగా దశాబ్ది వేడుకలు

సభా ప్రాంగణంలో ప్రత్యేక మెడికల్ క్యాంపులు,మొబైల్ టాయిలెట్లను కూడా ఏర్పాటు చేస్తున్నారు. సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఎల్ఇడి స్క్రీన్లతో, కార్యక్రమ లైవ్ ప్రసారానికి ఏర్పాట్లు చేస్తున్నారు. మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, హైదరాబాద్ వాటర్ వర్క్ ఎండి సుదర్శన్ రెడ్డి, జి.హెచ్.యం.సి కమిషనర్ రోనాల్డ్ రాస్, పంచాయత్ రాజ్ శాఖ కమిషనర్ అనితా రామచంద్రన్, హెచ్ఎండిఎ జాయింట్ మెట్రోపాలిటన్ కమిషనర్ ఆమ్రపాలి, హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, అడిషనల్ డి.జి శివధర్ రెడ్డి, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్, వివిధ శాఖల అధికారులు ట్యాంక్ బండ్ వద్ద ఏర్పాట్లను సమీక్షించారు.

**పరేడ్ గ్రౌండ్‌లో ముమ్మరంగా ఏర్పాట్లు :** తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావ వేడుకల నిర్వహణకు ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. . ముఖ్యమంత్రి తోపాటు రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఇతర ప్రముఖులు హాజరయ్యే ఈ ఆవిర్భావ వేడుకల నిర్వహణకు సికిందరాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ లో వివిధ శాఖలు పెద్ద ఎత్తున ఏర్పాట్లను చేపట్టాయి.

## 1200 మంది ఫోన్లు ట్యాప్

(మొదటి పేజీ తరువాయి)..

మొత్తాన్ని ఫార్మాట్ చేశామని వెల్లడించారు. ఆపై ధ్వంసం చేసిన హార్డ్ డిస్క్ లు, తదితరాలను నాగోల్, ముసరాంబాగ్ సమీపంలోని మూసీనదిలో పారేశాం అని ప్రణీత్‌రావు తన వాంగ్మూలంలో వెల్లడించారు. తాము ఉపయోగించిన మొబైల్ ఫోన్లు, పెన్ డ్రైవ్ లు బేగంపేట నాలాలో పారేశామని పేర్కొన్నారు. ప్రభాకర్ రావు రాజీనామా చేసి వెళ్ళిపోతూ ఫోన్ టాపింగ్ కు సంబంధించిన సమాచారాన్ని ధ్వంసం చేయాలని సూచించారని, ఆయన ఆదేశాలతోనే అలా చేశామన్నారు. ప్రస్తుతం ప్రణీత్ రావ్ వాంగ్మూలంలో పేర్కొన్న సమాచారం రాష్ట్రంలో పెను దుమారానికి దారి తీస్తోంది.

**ఆ సమయంలోనే అంతా..**

డిసెంబర్ 4వ తేదీ రాత్రి 7.30 గంటల నుంచి 8.15 గంటల వరకు ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించిన ఆధారాలను చెరిపేశామని ప్రణీత్‌రావు ఒప్పుకున్నట్లు తెలుస్తోంది. కన్వర్జెన్స్ ఇన్నోవేషన్ ల్యాబ్స్ కు చెందిన శ్రీనివాస్, అనంత్ ను ఎస్ఐబి ఆఫీస్‌కు పిలిచి, వారు ఇచ్చిన సర్వర్లు, హార్డ్ డిస్కులు వారికి ఇచ్చినట్లు ప్రణీత్‌రావు పోలీసులకు వెల్లడించారు. 50 హార్డ్ డిస్క్ లను తొల గించి కొత్త వాటినీ రీప్లేస్ చేశామని ప్రణీత్ రావు పేర్కొన్నారు. ఆర్ఎస్ఐ అనిల్ కుమార్ సిసి కెమెరాలను ఆఫ్ చేశారని, తమ ఆదేశాలు పాటించేందుకు అనిల్ కుమార్ మొదటి నిరాకరి ంచగా.. చివరికి అతడిని భయపెట్టి సిసి ఆఫ్ చేయించినట్లు ప్రణీత్‌రావు పోలీసుల వద్ద చెప్పారు.

## లాఠీచార్జి అబద్ధం

(మొదటి పేజీ తరువాయి)..

రసాయన ఎరువులు, ఇతర ఉపకరణాలు అందుబాటులోకి చేర్చడం ద్వారా ముందస్తు ఏర్పాట్లు చేశామని గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో విపక్షాలు ఈ రకంగా బదనాం చేయాలనుకుంటే రైతులను ఆందోళనకు గురిచేయడమేనంటూ ఆరోపించారు. ఏ విధమైన అపోహలకు తావు లేదు. రాజకీయ లబ్ధి పొందాలని రైతులను తప్పుదోవ పట్టిస్తే నమ్మవద్దని మంత్రి తుమ్మల సూచించారు.

**పచ్చిరొట్ట విత్తనాలకు అధిక డిమాండ్ :**

విత్తనాల కొనుగోళ్లపై ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూనే ఉన్నట్లు తెలిపారు. ఈ క్రమంలో రాష్ట్రంలో వారం రోజులుగా వర్షాలు ధాటిగా పచ్చిరొట్ట విత్తనాలకు కొన్ని ప్రాంతాల్లో అధికంగా డిమాండ్ ఏర్పడిందని తెలిపారు. ఆ విత్తనాలకు సంబంధించి అందుకు సంబంధించిన ఏజెన్సీలు, టీజీసీడ్స్, నేషనల్ సీడ్ కార్పొరేషన్‌లతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ రైతుల అవసరాలకు తగ్గట్లు అందుబాటులో ఉంచుతున్నారమని మంత్రి పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 50,942 క్వింటాళ్ల జిలుగు, 11,616 క్వింటాళ్ల జనుము, 236 క్వింటాళ్ల పిల్లి పెసర విత్తనాలు అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. ఇప్పటికే 20,518.40 క్వింటాళ్ల విత్తనాలను రైతులు కొనుగోలు చేశారన్నారు. విత్తనాలకు రాయితీ భరించేందుకు ప్రభుత్వం రూ. 1140.22 కోట్లు భరిస్తోందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు అందరూ వినియోగించుకోవాలని తెలిపారు. విత్తనాల అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హెచ్చరించారు.

## జయ జయహే

## తెలంగాణ రాష్ట్ర గీతం ..2.30 నిమిషాలు

తెలంగాణ ఏర్పడి పదేండ్లు గడుస్తున్న నేపథ్యంలో జూన్ 2న సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన సభలో రాష్ట్ర చిహ్నం, రాష్ట్ర గీతం, తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. ఈ సమీక్షలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, జయజయహే గేయ రచయిత అందెశ్రీ, సంగీత దర్శకులు కీరవాణి, తెలంగాణ జనసమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్, అద్దంకి దయాకర్, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, జేఏసీ నేత రఘు తదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066